Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 81 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 23-3-2025 పేజీలు : 12 వెల : 2/-

# డిలిమిటేషన్ 'నిష్పాక్షికంగా' జరగాలి

- లోక్‌సభ సీట్లను మరో 25 ఏళ్లు పెంచకూడదు: రేవంత్
- ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం పటిష్ఠ చర్యలతో సమస్య లేదు
- జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజనతోనే కొన్ని రాష్ట్రాలకు అన్యాయం
- రాజకీయ, న్యాయ కార్యాచరణ ప్రణాళికకు నిపుణుల కమిటీ ఉండాలి తమిళనాడు సిఎం స్టాలిన్





చెన్నై : లోక్‌సభ డిలిమిటేషన్ సమస్యపై రాజకీయ, న్యాయ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు నిపుణుల కమిటీ ఒకదానిని ఏర్పాటు చేయాలని డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శనివారం కోరారు. 'డిలిమిటేషన్ నిష్పాక్షికంగా' జరగాలని ఆయన ప్రతిపాదించారు. అయితే, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం పటిష్ఠత లక్ష్యంగా తీసుకునే చర్యలతో తమకు సమస్య ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో తొలి సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి) సమావేశంలో స్టాలిన్ ప్రసంగిస్తూ, తదుపరి జనగణన ఆధారంగా జరగనున్న లేదా భావి జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన కొన్ని రాష్ట్రాలను తీవ్రంగా ప్రభావితం చేయబోతున్నదని చెప్పారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు ఎ రేవంత్ రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నేత కె తారక రామారావు ప్రభృతులు సమావేశానికి హాజరయ్యారు. వివిధ సామాజిక పథకాలు, ప్రగతిశీల సంక్షేమ పథకాల ద్వారా జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు ఈ ప్రక్రియ వల్ల గణనీయంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని స్టాలిన్ సూచించారు.

ఈ విషయం గ్రహించే తాను తమిళనాడులో అన్ని పార్టీలతో ఈ నెల 5న ఒక సమావేశం నిర్వహించానని సిఎం తెలియజేశారు. 'ప్రస్తుత జనాభా ప్రాతిపదికపై ఇప్పుడు ఉన్న 543 సీట్లను తగ్గించినట్లయితే తమిళనాడు 8 సీట్లను నష్టపోతుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ లో సీట్లను పెంచినట్లయితే తమిళనాడు ప్రస్తుత ప్రాతినిధ్యం ప్రకారం వాస్తవ పెరుగుదలతో పోలిస్తే 12 సీట్లు నష్టపోతుంది. అది మా రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రత్యక్ష దెబ్బ అవుతుంది' అని ఆయన చెప్పారు. ఆ మరునాడు అంటే ఈ నెల 6న కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కోయంబత్తూరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు దామాషా ప్రాతిపదికపై పార్లమెంటరీ సీట్లను కోల్పోవని చెప్పారని, ఇది అస్పష్టంగా, గందరగోళంగా ఉందని స్టాలిన్ పేర్కొన్నారు. స్టాలిన్ ఈ సందర్భంగా 2023లో తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రచార సభ ప్రసంగాన్ని ప్రస్తావించారు.

'కుల గణన నిర్వహించాలని, జనాభా ఆధారంగా వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. తదుపరి చర్య డిలిమిటేషన్. కాంగ్రెస్ పార్టీ చెబుతున్నట్లుగా ప్రస్తుత జనాభా ఆధారంగా పార్లమెంట్ నియోజకవర్గాలను మార్చినట్లయితే, దక్షిణాది రాష్ట్రాలు 100 సీట్లను కోల్పోతాయి. దక్షిణాది ప్రజలు దీనిని అంగీకరిస్తారా?' అని ప్రధాని వ్యాఖ్యానించారని స్టాలిన్ వివరించారు. మోడీ చేసిన ఈ వ్యాఖ్య ఆధారంగా నియోజకవర్గాల సంఖ్య తగ్గుతుందనని ప్రధాని స్వయంగా 'అంగీకరించార'ని అర్థం అవుతోందని స్టాలిన్ పేర్కొన్నారు. 'బిజెపి రాష్ట్రాలను, వాటి హక్కులను దెబ్బ తీసే పార్టీగా ఉంటోంది. డిలిమిటేషన్ ప్లాన్‌లో తమ దురుద్దేశాలనే అమలుచేయాలని వారు కోరుకుంటున్నారు. ఏ రాష్ట్రమూ దీనిని అనుమతించరాదు. ఈ ముప్పును గ్రహించే తమిళనాడు ఇది వరకు ఎన్నడూ లేని ఐక్యతతో కృషి చేస్తోంది. అటువంటి ఐక్యతనే కోరుతూ తాను డిలిమిటేషన్‌పై జెఎసికి 'నిష్పాక్షిక డిలిమిటేషన్ కోసం జెఎసి' అని పేరు మార్చినట్లు స్టాలిన్ తెలియజేశారు. 'మేము డిలిమిటేషన్‌కు వ్యతిరేకం కాదు. నిష్పాక్షిక డిలిమిటేషన్‌కు మేము అనుకూలమని ఈ పేరు సూచిస్తోంది. ఒక రోజు సమావేశమై, చర్చించి, తీర్మానం ఆమోదించడంతో ఈ పోరాటం ముగియదు. హక్కుల సాధనకు నిరంతర కార్యాచరణ ఎంతో అవసరం' అని స్టాలిన్ చెప్పారు.

**దక్షిణాదిపై వేలాడుతున్న కత్తి: కేరళ సిఎం**

డిలిమిటేషన్ ప్రక్రియన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తిగా అభివర్ణించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ లేదా ప్రజాస్వామ్య సూత్రాలకు బదులు రాజకీయ ప్రయోజనాల దృష్టితోనే ఎవరినీ సంప్రదించకుండా ముందుకు సాగుతోందని ఆయన ఆరోపించారు. జనాభా ఆధారిత డిలిమిటేషన్ దక్షిణాదికి ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తూనే ఉత్తరాది రాష్ట్రాలకు బాగా మేలు చేస్తుందని విజయన్ వాదించారు.

## మరి 25 ఏళ్ల పాటు పార్లమెంటరీ నియోజకవర్గాల స్తంభన

కేంద్రానికి జెఎసి అభ్యర్థన
ప్రధాని మోడీకి ఎంపిలు వినతిపత్రం
అందజేయాలని నిర్ణయం



చెన్నై : 1971 జనాభా లెక్కల ప్రాతిపదికపై పార్లమెంటరీ నియోజకవర్గాలపై స్తంభనను మరి 25 సంవత్సరాల పాటు కొనసాగించాలని కేంద్రానికి డిఎంకె నాయకత్వంలోని సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి) సమావేశం శనివారం విజ్ఞప్తి చేసింది. పార్లమెంట్ సభ్యులు తమ కోర్కెలపై ఒక ఉమ్మడి వినతిపత్రాన్ని ప్రస్తుత పార్లమెంటరీ సమావేశాల సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పించాలని జెఎసి సమావేశంలో నిర్ణయించింది. జెఎసి సమావేశంలో ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించారు.

'న్యాయమైన రీతిలో డిలిమిటేషన్' జరిగేలా చూడాలని కోరుతూ డిఎంకె నేతృత్వంలో జెఎసిని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ప్రజాస్వామ్య వ్యవస్థ 'ఉద్దేశం, లక్షణం' మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ చేపట్టే ఏ డిలిమిటేషన్ ప్రక్రియనైనా పారదర్శకంగా, అన్ని రాష్ట్రాల రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములు చర్చించి , దోహదం చేసే రీతిలో నిర్వహించాలని తీర్మానం కోరింది. '42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణల వెనుక శాసనవ్యవస్థ ప్రధానోద్దేశం జనాభా నియంత్రణ చర్యలను సమర్థంగా అమలు జరిపిన రాష్ట్రాలను పరిరక్షించడం/ ప్రోత్సహించడం అయినందున, జాతీయ జనాభా క్రమబద్ధీకరణ లక్ష్యాన్ని ఇంకా సాధించనందున 1971 జనాభా లెక్కల ప్రాతిపదికపై పార్లమెంటరీ నియోజకవర్గాల స్తంభనను మరి 25 సంవత్సరాలు పొడిగించాలి' అని జెఎసి తన తీర్మానంలో సూచించింది. జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు జరిపిన, తద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలను

మిగతా 2లో

## రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టుల మంజూరు



హైదరాబాద్ : గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు (జిపిఓలను) మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ విఆర్ఓలు, మాజీ విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకొని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇటీవల కేబినెట్ భేటీలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గతంలో విఆర్ఓలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం దరఖాస్తులను తీసుకోనుంది. ఉగాది తర్వాత 50 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. 10,954 జిపిఓ పోస్టులను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థను అందుబాటులోకి ప్రభుత్వం తెలుస్తుందన్నారు.

## తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు..!



హైదరాబాద్: 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు, ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్‌లోనే నేను నివసిస్తున్నాను, మీలా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో నివసించడం లేదు' అని శాసనసభ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు, ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందాం' అని మంత్రి గట్టి కౌంటర్ ఇచ్చారు. శాసనసభలో శనివారం పలు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న వ్యాఖ్యలను సీతక్క ఖండించారు. ఈ సందర్భంగా కాసేపు ఇద్దరి మధ్య వాగ్వాదం ఆసక్తిగా జరిగింది. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో

మిగతా 2లో

- ప్రభుత్వ క్వార్టర్‌లోనే నేను ఉంటున్నాను
- మీలా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటలో నివసించడం లేదు
- అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం

## దావత్ ఏ ఇఫ్తార్ ఘనంగా నిర్వహించండి



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ : దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు

మిగతా 2లో

## ఆలూ లేదు.. చూలూ లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించాల్సిన విధి విధానాలే ఇంకా ఖరారు కాకుండా దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ కొన్ని పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నంపై మండి పడ్డ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడి 'ఆలూ లేదు.. చూలూ లేదు..కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంద'ని వ్యాఖ్యానించారు. చెన్నైలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీని వ్యతిరేకించే పక్షాలు- కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, కమ్యూనిస్టులు శనివారం నాడు సమావేశమవడం పట్ల కిషన్‌రెడ్డి కన్నెర్ర చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పైకి నియోజకవర్గాల పునర్విభజన అని చెప్తున్నప్పటికీ, వాస్తవానికి వారి అజెండా

మిగతా 2లో



## ఏప్రిల్ 5న ప్రధాని మోడీ శ్రీలంక పర్యటన

కొలంబో : భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏప్రిల్ 5న శ్రీలంకను సందర్శించనున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకె ప్రకటించారు. దిస్సనాయకె పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేస్తూ మోడీ పర్యటనకు తేదీని వెల్లడించినట్లు వార్తా పోర్టల్ 'అడదెరాన.ఎల్‌కె' తెలియజేసింది. శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రి విజిత హెరాత్ క్రితం వారం ప్రకటించిన విధంగా అధ్యక్షుడు దిస్సనాయకు నిరుడు ఢిల్లీ పర్యటనలో కుదుర్చుకున్న ఒప్పందాల ఖరారు నిమిత్తం మోడీ కొలంబో వస్తారు. తూర్పు తీరమైన ట్రిన్‌కోమలి జిల్లాలోని సంపూర్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణ కార్యక్రమం భారత ప్రధాని పర్యటన సమయంలోనే మొదలవుతుందని కూడా అధ్యక్షుడు పార్లమెంట్‌కు తెలిపారు. శ్రీలంకలో సుస్థిర పరిస్థితుల కారణంగా మోడీ సందర్శిస్తున్నారని దిస్సనాయకె తెలియజేశారు. క్రితం నెల ఆ ద్వీప దేశంలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకుశ్రీలంక, భారత్ ఒక ఒప్పందానికి వచ్చినట్లు శ్రీలంక ఆరోగ్య శాఖ మంత్రి నళిందా జయతిస్స ప్రకటించారు.

# తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు..!

లేదో తెలుస్తుందా?, రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో తిరుగున్నట్లు ఉందని మంత్రి మండిపడ్డారు. బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసింది మీరేనని, వరి వేస్తే ఉరి అన్నది కూడా మీరేనని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని, ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని సభావేదికగా మంత్రి సీతక్క వెల్లడించారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని, భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు.నాది నిరాడంబర జీవితం, నా కుమారుడు కూడా హన్మకొండ లోనే ఉంటాడని మంత్రి సీతక్క అన్నారు. నీ జీవన విధానం, నా జీవన విధానం ప్రజలకు తెలుసునని పాడి కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. వైయస్ఆర్ భవనంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మా ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్న సీతక్క టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మా ఇంటికి రావాలని ఆహ్వానం పలుకుతున్నానని అన్నారు. మీ అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నాను, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని అన్నారు.

**నేనేమీ సీతక్కను అనరాని మాటలు అనలేదు: కౌశిక్‌రెడ్డి**

మంత్రి సీతక్కను తానేమీ అనరాని మాటలు ఏమీ అనలేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసిన అనంతరం కౌశిక్‌రెడ్డి స్పందిస్తూ మీరు ప్రభుత్వ భవనంలో ఉన్నారని మాత్రమే అన్నాను తప్ప ఇంకేమీ అనలేదని అన్నారు. తాను మాత్రం కోటలో లేనని, 500 గజాల ఇంట్లోనే ఉంటున్నానని బదులిచ్చారు. ప్రభుత్వం సిఎం కోసం నిర్మించి ఇంట్లో ఉంటున్నారని అన్నాను తప్ప ఎలాంటి విమర్శలు చేయలేదని అన్నారు. ఈ విషయంపై కొందరు కాంగ్రెస్ సభ్యులు రికార్డుల నుంచి కౌశిక్‌రెడ్డి మాటలు తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని ఒక గిరిజన మహిళ, మంత్రి అయిన సీతక్కను ఉద్దేశించి ఇలా మాట్లాడడం కరెక్ట్ కాదని అన్నారు. శ్రీధర్ అన్నగారు తనకు గురువుతో సమానమని, రాజకీయం తాను ఆయన నుంచే నేర్చుకున్నానని కౌషిక్ రెడ్డి అన్నారు. దీంతో కాసేపు వాగ్వాదం తర్వాత మరో సభ్యుడు మాట్లాడడంతో సద్దుమణిగింది.

# ఆలూ లేదు.. చూలూ లేదు..

# కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది

బీజేపీపై విషం కక్కడమేననేది స్పష్టమవుతోందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గ్యారెంటీల హామీల అమలు వైఫల్యాలతో కాంగ్రెస్, తమిళనాడులో అవినీతి కుటుంబ పాలనతో డీఎంకే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అటు బీఆర్ఎస్ అధికారం కోల్పోయి గత పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేకపోయిందని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ధైర్యం కూడా చేయలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించి, భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆ పార్టీలపై కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని వ్యాఖ్యానించారు. వరుసగా మూడోసారి మోడీ అధికారంలోకి రావడమే కాదు, 15 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా, మరో 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్నాయని తెలిపారు. బీజేపీ రోజురోజుకు విస్తరిస్తూ ఉంటే, కాంగ్రెస్ కుచించుకుపోతుందన్న కిషన్‌రెడ్డి నేడు కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమితం కావడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉందని కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. వివిధ ఎజెండాలతో సమాజంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో జేఎన్‌యులో తుక్డే తుక్డే గ్యాంగ్‌ను ముందుపెట్టి విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నించి విఫలమైందని, ఆ తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసిందని తెలిపారు.అవేవీ పారకపోవడంతో ఇప్పుడు డీలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ముందు పెట్టి ఉత్తర- దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.డీలిమిటేషన్‌లో తమిళనాడుకు, దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న మరో కృత్రిమ వాదాన్ని స్టాలిన్ సృష్టించారని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు తదితర పక్షాలు తందానా అంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అన్న మా ఆరోపణలు నిజమని మరోసారి నిరూపితమైందని కిషన్‌రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా అన్ని రాష్ట్రాలను సంప్రదించి, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా, దేశహితమే లక్ష్యంగా డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొస్తారని తెలిపారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో స్పష్టం చేశారని ఆయన గుర్తు చేశారు.

# నెలాఖరులోగా ఐదెకరాల వరకు రైతు భరోసా

**%అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి**

**తుమ్మల రూ.2లక్షలకు మించి**

**ఉన్న రుణాలను మాఫీ చేయలేదని**

**నిరసిస్తూ బిఆర్ఎస్ నేతల వాకౌట్**

**అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై**

**చేతులెత్తేసిన సర్కార్ : హరీశ్**

హైదరాబాద్: ఐదెకరాల వరకు రైతు భరోసాను ఈ నెలాఖరులోగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు శాసనసభలో శనివారం రాత్రి ప్రకటించారు. ఇప్పటివరకు మూడెకరాల వరకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయ గా మూడు నుంచి ఐదెకరాల మధ్య భూమి కలిగిన వారికి నెలాఖరులోగా రై తుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి వివరించారు. అయితే ఈ సందర్భంగా ప్రభుత్వ గతంలో ప్రకటించిన విధంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఇప్పటికే చేశామని పేర్కొన్నారు. ఆ పైన ఉన్నవాటికి చేయడం లేదని, అది తమ హామీ కాదని మంత్రి స్పష్టం చేశారు.

ఇప్పటివరకు రూ. 2 లక్షలలోపు రుణం ఉన్న 25 లక్షల రైతుల కుటుంబాలకు రూ.20,616 కోట్లు జమ చేశామన్నారు. రుణమాఫీపై మంత్రి చేసిన ప్రకటనను తప్పుపడుతూ బిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు మంత్రి ప్రకటనతో బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు ఉన్న రుణానికి ఆ పైనున్న వడ్డీని చెల్లించే రైతులకు ఈ పథకాన్ని వర్తిస్తామని ప్రక టించారని మరి వారి సంగతేంటి? అని హరీశ్‌రావు నిలదీశారు. తాము ఎన్నికల్లో హామీ ఇచ్చింది రెండు లక్షల రుణానికి మాత్రమే మాఫీ చేస్తా మని చెప్పామని, దానికి కట్టుబడే చేశామన్నారు. ఆ పైనున్న వాటికి చేయడం మా హామీ కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కార్: హరీశ్ రావు

వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటనతో రుణమాఫీ కథ ముగించే కుట్ర చేస్తున్నారని స్పష్టమవుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు లక్షల పైన రుణం ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏమిటని, నమ్మి ఓటేసిన పాపానికి నయవంచన చేసింది కాంగ్రెస్ సర్కారని ధ్వజమెత్తారు. మంత్రి ప్రకటనకు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి ఎలాంటి పొంతన లేదని, ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల సిఎం రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేసి తీరాలని డిమాండ్ చేశారు.

రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి ని ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుంది. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూనే ఉంటుంది. రుణమాఫీ హామీ అమలును ప్రణాళిక ప్రకారం అటకెక్కించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇలా ఉండగా, సభలో శనివారం పశుసంవర్థక, మత్స్యపరిశ్రమ, కార్మిక మరియు ఉపాధి కల్పన, వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, విద్యా వైద్య, కుటుంబసంక్షేమం, రవాణా, బిసి సంక్షేమం తదితర శాఖలకు చెందిన పద్దులకు సభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను సోమవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు.

# కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది

**కాంగ్రెస్, బిఆరెస్ ఒకే తాను ముక్కలు**


**డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందన**

జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయకుండానే ప్రతిపక్షాల రాద్ధంతం సరికాదని అన్నారు. తమిళనాడులో శనివారం జరిగిన డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశంపై ఎంపీ ఈటల స్పందించారు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలను ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవని ఈటల పేర్కొన్నారు.

కాంగ్రెస్, బిఆరెస్ రెండూ ఒకే తాను ముక్కలని, అధికారం కోసం అర్రులు చాచే వాళ్లని మండిపడ్డారు. బీజేపీ ప్రజల కోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారని విమర్శించారు. ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదని, ఇలా మాట్లాడకుండా కేంద్రం విధి విధానాలు ప్రకటించినప్పుడు మాట్లాడితే మంచిదని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశం కోణంలో ఆలోచన చేయాలి తప్ప సంకుచిత ఆలోచన చేయవద్దని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని సభలైనా పెట్టుకోవచ్చునని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలను నమ్మి సమావేశం నిర్వహించడం సరికాదని హితవు పలికారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఇలానే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి ఇప్పుడు కుప్పకూలిపోయిందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ అబద్ధపు ప్రచారాలు చేశారని గుర్తు చేశారు. ఆ శక్తి ఎవరికీ లేదు సాధ్యం కాదని తెలిసినా కూడా మోసకారులు, అబద్ధాల కోరులు ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తారనడానికి ఆ ఒక్క ఉదాహరణ చాలని ఈటల తెలిపారు. సీట్లు తగ్గుతాయనిది కూడా అలాంటి ప్రచారమేనని స్పష్టం చేశారు. గొప్ప రాష్ట్రంగా ఉన్న కర్ణాటకని కాంగ్రెస్ ఖతం పట్టించిందని అన్నారు. ఇలా రాష్ట్రాలను దిగజార్చి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పులు పుట్టని రాష్ట్రాలుగా చేశారని ఎద్దేవా చేశారు.

# అత్యాచార ఘటనపై అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు..



న్యూఢిల్లీ : అత్యాచార కేసు విచారణ సందర్భంగా ఇటీవల అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. మహిళ ఛాతీని తాకడం అత్యాచారం కిందకు రాదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. దీనిపై కేంద్ర మహిళా ,శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తీర్పు సమ్మతం కాదని , దానిని పరిశీలించాలని సుప్రీం కోర్టును కోరారు. ఇలాంటి తీర్పులతో సమాజం లోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. ..2021 నవంబరు నాటి లైంగిక వేధింపుల కేసు ఇది.ఉత్తరప్రదేశ్ లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి ) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు వారిని సమీపించారు.

బాలికను ఇంటిదగ్గర దింపుతామని నమ్మించి బైక్‌పై ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో ఆ యువకులు అమ్మాయిపై అత్యాచారానికి యత్నించారు. ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురి చేశారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్‌మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన అత్యాచారం కిందకు రాదంటూ నిందితులకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. ఈ నేపథ్యం లోనే కేంద్ర మంత్రి స్పందించారు.

# మరి 25 ఏళ్ల పాటు పార్లమెంటరీ నియోజకవర్గాల స్తంభన

శిక్షించరాదని, ఇందు నిమిత్తం కేంద్రం అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయాలని జెఎసి కోరింది. ప్రాతినిధ్య రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులతో కూడిన కోర్ కమిటీ పైన పేర్కొన్న సూత్రాలకు భిన్నంగా ఏ డిలిమిటేషన్ ప్రక్రియనైనా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే ఏ ప్రయత్నాలనైనా తిప్పికొట్టేందుకు పార్లమెంటరీ వ్యూహాలను సమన్వయం చేస్తుంది. ఎంపిల కోర్ కమిటీ పైన ప్రస్తావించిన విధంగా ఉమ్మడి వినతిపత్రాన్ని ప్రస్తుత పార్లమెంటరీ సెషన్‌లో ప్రధానికి అందజేస్తుంది' అని తీర్మానం తెలియజేసింది. సమావేశంలో ప్రాతినిధ్యం ఉన్న వివిధ రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఈ అంశంపై తమ తమ రాష్ట్రాలలో సముచిత శాసనసభ తీర్మానాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నించి, కేంద్ర ప్రభుత్వానికి ఆ విషయం నివేదిస్తాయని తీర్మానం తెలిపింది.'గత డిలిమిటేషన్ ప్రక్రియల చరిత్ర, నేపథ్యం, తమ తమ రాష్ట్రాల పౌరులపై ప్రతిపాదిత డిలిమిటేషన్ పరిణామాల గురించిన సమాచారాన్ని సమన్వయీకృత ప్రజాభిప్రాయ సేకరణ వ్యూహం ద్వారా అందజేసేందుకు అవసరమైన యత్నాలను జెఎసి చేస్తుంది' అని తీర్మానం తెలియజేసింది. ఇది ఇలా ఉండగా, డిఎంకె సామాజిక మాధ్యమంలో అడ్వర్టైజ్‌మెంట్‌ల ద్వారా డిలిమిటేషన్ గురించిన సమాచారం పంపిణీకి తన యత్నాలు ప్రారంభించింది.

# దావత్ ఏ ఇఫ్తార్ ఘనంగా నిర్వహించండి

ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు.లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారీ సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారీ సమీక్ష చేస్తారని తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పచార ఆర్భాటానికి మచ్చుతునక

**%ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' పథకంపై కాంగ్రెస్ విమర్శ**

**భారత్ ప్రపంచ ఉత్పత్తి కేంద్రం కాలేదు**

**బిజెపి వాగ్దానం నెరవేరలేదు**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపణ**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే 'మేక్ ఇన్ ఇండియా' (భారత్‌లో తయారీ) పథకంపై మోడీ ప్రభుత్వాన్ని శనివారం తూర్పారబట్టారు. 'మోడీ ప్రభుత్వ 'భారత్‌లో తయారీ' సాఫల్యంలో కన్నా ప్రచార ఆర్భాటానికి మచ్చుతునక. 2014 మేనిఫెస్టోలో భారత్‌ను 'ప్రపంచ ఉత్పత్తి కేంద్రం' చేసేందుకు బిజెపి పది వాగ్దానాలు చేసింది. వాటిలో ఏవీ నెరవేరలేదు' అని ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. పరిస్థితి 'అధ్వానంగా' మారిందని, ఉత్పత్తి సంస్థల్లో ఉపాధి కల్పన, జిడిపిలో తయారీ వాటా 'భారీగా క్షీణించాయి' అని కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు.

'పిఎస్‌యులను విక్రయిస్తున్నారు. ఎంఎస్ఎంఇలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగం అవరోధాలు పరిపాటిగా మారాయి. భారతీయ వాణిజ్యవేత్తలు భారత్‌ను ఎంచుకోవడానికి బదులు విదేశాలకు తరలిపోతూ, అక్కడ సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఎగుమతులు యథేచ్ఛగా క్షీణిస్తున్నాయి' అని ఆయన ఆరోపించారు. ఖర్గే రెండు నిర్దిష్ట ప్రశ్నలు సంధించారు. 'గుర్తించిన 14 రంగాల్లో 12 రంగాలు ముందుకు సాగని అనంతరం ఎంతో ప్రచారం చేసిన, రూ. 1.97 లక్షల కోట్లు విలువ చేసే పిఎల్ఐ పథకం మొదటి దశకు మోడీ ప్రభుత్వం స్వస్తి పలికిందా? భారత మొత్తం ఎగుమతుల్లో సరకుల వాటా మోడీ ప్రభుత్వం కింద కనీసం 50 ఏళ్లలో కనిష్ఠ స్థాయికి పడిపోయింది?' అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ సారథ్యంలోని యుపిఎ హయాంలో భారత చరిత్రలోనే అది అత్యంత వేగంగా పెరిగిందనేది వాస్తవం అని ఖర్గే అన్నారు. 'సిసలైన 'ఆత్మనిర్భర్ భారత్' కాంగ్రెస్ హయాంలోనే చోటు చేసుకుందని బహుశా మోడీజీ ఇప్పుడు గ్రహిస్తారేమో' అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 2024 అక్టోబర్ నాటికి తయారీ ప్రోత్సాహకాల కోసం కేటాయించిన నిధుల్లో 8 శాతం కన్నా తక్కువగా మోడీ ప్రభుత్వం వినియోగించిందని, ఉత్పత్తి లక్ష్యంలో 37 శాతం మాత్రమే సాధ్యమైందని సూచిస్తున్న మీడియా వార్తలను కూడా ఖర్గే ఉటంకించారు.

**అమెరికా చట్టాలకు భారతీయ విద్యార్థులు లోబడి ఉండాలి**

**అక్కడి చట్టాలు, నిబంధనలను పాటించాల్సిన**

**బాధ్యత విద్యార్థులపై ఉంది**

**యుఎస్‌లోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచన**

**ఏవైనా ఇబ్బందులు వస్తే భారత ఎంబసీ, కాన్సులేట్‌లు సాయం**

**అందిస్తాయన్న కేంద్రం**

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు ఆయా దేశాల విచక్షణాధికారాలకు సంబంధించినవని, వాటిని పాటించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. అమెరికా చట్టాలకులోబడి అక్కడ చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు ఉండాలని కేంద్రం సూచించింది. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు సాయం అందిస్తాయని కేంద్రం తెలియజేసింది.విదేశీయులు మన దేశానికి వచ్చినప్పుడు మన చట్టాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని మనం భావిస్తామని, అదే విధంగా మన పౌరులు విదేశాల్లో ఉన్నప్పుడు ఆయా దేశాల చట్టాలు, నిబంధనలను పాటించాలని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీలకు, యూనివర్శిటీలకు ఫెడరల్ నిధులను నిలిపివేస్తామని, ఆందోళనలకు పాల్పడేవారిని జైలుకు లేదా వారి స్వదేశానికి పంపించడం జరుగుతుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.

సత్యమేవ జయతే

ఆదివారం 23 మార్చి 2025

## సీఎంఆర్ చెక్కు పంపిణీ చేసిన తాజా మాజీ సర్పంచ్ మాధవి నవీన్ గౌడ్



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామానికి చెందిన కుమ్మరి మౌనిక, కుమారుడు ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం సీఎంఆర్ దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైనటువంటి 60 వేల రూపాయల చెక్కును శనివారం మధుర గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి నవీన్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అడగగానే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ వాటర్ డే దినోత్సవం




సత్యమేవ జయతే/హత్నూర: ప్రపంచ వాటర్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందని కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్స్ సూర్య ప్రకాష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొట్టు బొట్టు నీటిని ఆదా చేయాలని నీటిని వృధా ఖర్చు కాకుండా స్టోరేజ్ లా ఏర్పాటు చేసుకోవాలని ప్రధాన వీధుల కుండా ర్యాలీ నిర్వహిస్తూ గ్రామస్థకు అవగాహన కలిగించడం జరిగింది అన్నారు. అనంతరం పాఠశాలలో నీటి వనరులపై వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ లో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల,పంచాయతీ కార్యదర్శి దర్శన్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్, ఉప సర్పంచ్ వసంత వీరేశం,గ్రామ పెద్దలు నరసింహులు, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ టెక్నీషియన్ పవన్, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీస్ లు .







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగిలో శనివారం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు జాక్ రవికుమార్, రఘువీర్, హరి ,నరేష్ అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా వారిని పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రాఘవపూర్ మాజీ సర్పంచ్ జగన్ బలాల పోలీస్ స్టేషన్లో పరామర్శించి పోలీసుల చర్యను ఖండించడం జరిగింది

ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన ఉస్మానియా యూనివర్సిటీకి సర్క్యులర్‌తో సంకెళ్లు విధించారని, తీసుకొచ్చిన సర్క్యులర్ను వెంటనే రద్దు చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు

## ప్రతి నీటి చుక్కను ఓడిసి పట్టి జల సంరక్షణ చేద్దాం భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి రాకుండా కాపాడుదాం...






### ప్రపంచ జల దినోత్సవ వేడుకలను నిర్వహించిన విద్యార్థులు...

సత్యమేవ జయతే - గుమ్మడిదల ప్రతి నీటి చుక్కను ఓడిసిపట్టి జల సంరక్షణ చేద్దాం భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి రాకుండా కాపాడుకుందాం అంటూ విద్యార్థులు ప్రపంచ జల దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు గుమ్మడిదల మండలం కానుకుంట జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు సేవ్ ద వాటర్ అనే కార్యక్రమం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ సమస్త జీవరాశికి ఆధారమైన ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని జల సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి నుండి కాపాడాలని సూచించారు నీరును పొదుపు చేయాలని నీటి ప్రాముఖ్యతను విద్యార్థులకు సూచించి అవగాహన కల్పించారు విద్యార్థులతో నీరు పొదుపు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులు నీటి బిందువు ఆకారంలో కూర్చొని భవిష్యత్ తరాలకు నీటిని అందించాలని సంకేతాన్ని అందజేశారు కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సువర్చల, రజిని, జ్యోతి, రత్న, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి









సత్యమేవ జయతే -కొండాపూర్ గర్భిణీలు బాలింతలతో మాట్లాడి పోషకాహారం అందుతున్న తీరును తెలుసుకున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు. జిల్లాలోని కొండాపూర్ మండలం, మల్కాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని , ప్రతిభ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు బాలింతలతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి అందుతున్న సేవలను గురించి వివరాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సమయానికి టీకాలు తీసుకోవాలని ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వాడాలని సందర్భంగా మహిళలకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల ప్రకారం మహిళలకు పోషకాహారం అందించడం కోసం అభివృద్ధి కోసం అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ ఈ సందర్భంగా వారికి వివరించారు. అంగన్వాడి ద్వారా అందించిన సేవలను ప్రతి వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.





### ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .

సత్యమేవ జయతే -కొండాపూర్మండల కేంద్రమైన కొండాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని వివిధ తరగతి గదులలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులు కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని,విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచి వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో అంకెలు పెంచుతున్నారు తప్ప.. ఖర్చు చేయడంలేదు





## చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి

## ఆటకేక్కిన అంబేద్కర్ అభయహస్తం పథకం

## డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## మారుపాక అనిల్ కుమార్.

సత్యమేవ జయతే:మెదక్బడ్జెట్ లో అంకెలు పెంచుతున్నారు తప్ప..ఖర్చులుమాత్రం చేయడం లేదని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. శనివారం మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో (డి హెచ్ పి ఎస్) మెదక్ జిల్లా మూడో మహాసభ కు ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు.

2025- 26 ఆర్థిక సంవత్సరంలో రూ 3,04,965 కోట్ల రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితుల సంక్షేమానికి రూ 40,231, 61 కోట్లు కేటాయించారని ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ 750 కోట్లు కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం చేయడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్ లో రూ 13,617 కోట్లు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయట్లేదన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్ లో ఖర్చు చేయాలన్నారు. సబ్ ప్లాన్ చాటిగం చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. దళితుల యొక్క ఆవాసాలు, విద్యా,వైద్యం,రహదారులు, త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదని ఆరోపించారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా రూ 750 కోట్లు కేటాయిస్తామని, రూ 12 లక్షలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెండింగ్ లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్ ఉండటం విచారకరమన్నారు. గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు. దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదని విమర్శించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలని డిమాండ్ చేశారు.సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఆకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పానుగంటి నందం, నూతన కౌన్సిల్ ఎన్నుకోవడం డి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు బి సంతోష, సంగమేశ్వర్, కిషన్ శ్రీనివాస్, బిక్షపతి,వినయ్, ఎర్రదాసు లక్ష్మణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాలపై అవగాహన సదస్సు









సత్యమేవ జయతే –కొండాపూర్భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం తెర్పోల్ గ్రామం, కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "%ఝుష్ట్రుఝు చీ+ూ%" స్వచ్ఛంద సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. సభాధ్యక్షులు జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, ౖంతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా మరియు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా"డి.వైద్యనాథ్ లు మాట్లాడుతూ, భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ మరియు అతిథుల ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి పరిశ్రమలకు సన్మానం చేశారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్, మండల రెవెన్యూ అధికారి ఎస్తేర్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా"సంతోష్ కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ మరియు ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ మరియు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలోని ఎమ్మెల్యే గారి ఇంటి వద్ద నవాబ్ పేట్ మండలానికిచెందిన లబ్ధిదారులకు మంజూరైన చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు అనుమతి ఇవ్వండి."

## - డిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.





సత్యమేవ జయతే - న్యూడిల్లి న్యూడిల్లి : బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్ పార్లమెంట్ లో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ డిల్లీలో పోరాటాన్ని బలోపేతం చేయడానికి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిల్లీలో ఆమరణ దీక్షకు అనుమతి కోరుతూ డిల్లీ పోలీస్ కమిషనర్ కు వినతి చేశారు, దీనిపై స్పందించిన పోలీస్ వారు 31తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు అనుమతి ఇచ్చారు, ఏది ఏమైనా బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష చేసి ప్రభుత్వాన్ని కదిలించి బీసీ బిల్ కు చట్ట భద్రత సాధిస్తామని సంజయ్ కుమార్ తెలిపారు.

## భీమ్ దీక్ష ముగింపు సభ

## - విజయవంతం చేద్దాము

## - భీమ్ దీక్ష

## - జ్ఞానం కోసం దీక్ష

## పూజ గదిలతో పాటు పుస్తక గదిని నిర్మించుకోవాలి

## పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలు జరుపుకుందాం

## మహనీయులకు ఘన నివాలులు అర్పిద్దాం

## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారం జగన్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : భీమ్ దీక్షలో భాగంగా మైలారం జగన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అట్టడుగున జీవిస్తున్న కడపటి వాడు మొదటి వాడుగా కావడానికి మహనీయులు గౌతమ బుద్ధుడు, సంతు రవిదాస్, చత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే,సాహు మహారాజ్,పెరియర్, అంబేద్కర్, కాన్సిరాం లాంటి మహనీయులను, సామాజిక కవులు,పోరాట యోధులు న్యాయ పరివర్తన కలిగించి మన జాతుల్లో ఆత్మగౌరాన్ని నింపారు.

భీమ్ దీక్షలో భాగంగా ఉదయం ఐదు గంటలకే ముందే నిద్రలేవలం, కనీసం గంట ప్రమాణం చేయడం, ప్రతిరోజు స్వేరో గీతం పాడాలి, కనీసం గంట పాటు చదవాలి, దైనందిన పనులు చేసుకోవాలి పడుకునే ముందు స్వేరోస్ పది ఆజ్ఞలు పలికి పడుకోవాలి.

అదేవిధంగా భీమ్ దీక్ష భాగంలో మహనీయుల చరిత్రలు వారి త్యాగాలు వారి ఆలోచన ప్రస్తుత పరిస్థితులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

అంబేద్కర్ విజ్ఞాన మందిరాలు ఏర్పాటు చేయాలి, ప్రతి స్వేరో తన దగ్గర్లో ఉన్న విజ్ఞానం మందిరాలను సందర్శించాలి, ఈ మాసంలో పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించాలి.

ఏప్రిల్ 13న తలకొండపల్లి లో జరిగే స్వేరోస్ భీమ్ దీక్ష ముగింపు కి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది 13వ తారీకు సాయంత్రం 6 నుండి 12 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు విచ్చేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు భయ దహనం కార్యక్రమం

సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కార్యక్రమాలు

## మీ పిల్లల భవిష్యత్

**- కోయంబత్తూర్ లోని ఒక పాఠశాల వేసవి సెలవులు ప్రకటిస్తూ తల్లితండ్రులకు ఒక లేఖ రాసింది.**

**- చదివితే అలాంటి మంచి విద్యాబుద్ధులు నేర్పించే పాఠశాలలో చదివించాలి పిల్లల్ని అనిపిస్తూంది.**

**- ఆ లేఖ సారాంశం తర్జుమా చేసి ఇస్తున్నాను. నచ్చితే మీ వాట్సాప్ ద్వారా ఇతరులకు పంపించండి.**



సత్యమేవ జయతే – కోయంబత్తూర్ ప్రియమైన తల్లితండ్రులారా...గత పదినెలలుగా మీ పిల్లల్ని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దడానికి మా శాయశక్తులా కష్టపడ్డాం. పిల్లలు పాఠశాలకు రావడానికి తహతహలాడేలా చేయడంలో విజయం సాధించాం అని చెప్పుకునే స్థాయికి చేరుకున్నాం. రాబోయే రెండు నెలలు, మీరు, పిల్లల సహజ సంరక్షకులు వారితో గడుపుతారు. పిల్లల్ని తీర్చిద్దడానికి కొన్ని ఉపయోగపడే కొన్ని చిట్కాలు మీతో పంచుకుంటున్నాము వారి సెలవులు ఆనందంగా, ఉపయుక్తంగా ఉండడానికి.

1. రోజూ రెండు పూటలా వారితో కలిసి భోజనం చేయండి. వారికి రైతులు పడే కష్టాలను వివరించండి. ఎంత శ్రమిస్తే పంట చేతికి వస్తుందో తెలియచేయండి. పదార్థాలు వృధా చెయ్యకుండా తర్ఫీదు ఇవ్వండి.
2. వాళ్ళు తిన్న భోజనం ప్లేటు ఎత్తడం, కడుక్కోవడం నేర్పించండి. వాళ్లకు శ్రమ విలువ తెలుస్తుంది. పని విలువ అర్ధమౌతుంది. మన పని మనం చేసుకోవడం నామోషీ కాదని తెలుస్తుంది.
3. పిల్లల్ని వంటింట్లోకి రానివ్వండి. వాళ్ళ సలాడ్స్ వాళ్లనే చేసుకోనివ్వండి.
4. ప్రతిరోజూ ఐదు కొత్త ఆంగ్ల పదాలు నేర్చుకునేటట్టు చూడండి. 5. మీ ఇంటి చుట్టుపక్కల వారితో పరిచయం చేసుకోమనండి. వాళ్ళతో ఒక అనుబంధం ఏర్పడనివ్వండి.
6. అమ్మమ్మ, బామ్మ , తాతగార్లతో కొన్నిరోజుల పాటు గడపనివ్వండి. పెద్దవారితో ఒక చక్కటి అనుబంధం ఏర్పడనివ్వండి. పెద్దవారి ప్రేమాభిమానాలు వారికి చాలా ఉపయోగం.
7. మీ పిల్లల్ని మీరు పనిచేసే చోటుకు తీసుకెళ్లండి. మీరెంత కష్టపడి పనిచేయడమే కాదు, వారికి మీ కష్టార్జిత విలువ తెలుస్తుంది.
8. వారం వారం జరిగే సంతకు తీసుకెళ్లండి. జాతర ఉంటే చూపించండి.
9. వాళ్ళకి మొక్కలు నాటడం, మొక్కల సంరక్షణ లాంటి పనులు చేయించండి.

పెరట్లో కానీ కుండీలలో కానీ విత్తనాలు నాటించండి. వాళ్లకు చెట్ల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి తెలియచేయండి. చెట్లు, వృక్షాలు వారి జీవితంలో అంతర్భాగం అనే అవగాహన ఏర్పరచండి.

10. మీ చిన్ననాటి అనుభవాలను వారికి తెలియచేయండి. మీ కుటుంబ చరిత్ర గురించి అవగాహన కల్పించండి.
11. పిల్లలు సెలవులు పూర్తిగా ఇంట్లో ఉండకూడదు , బయట అడుకోవాలి అని ప్రోత్సహించండి. పిల్లలకు ఆటల్లో గాయపడడం సహజం, అలాగే ఆటలాడితే మురికిగా అవ్వడం కూడా సాధారణం. వాళ్ళకి నొప్పి తెలీనివ్వండి. అస్తమాను సోఫాలో, కుర్చీల్లో కూర్చుంటే బద్ధకస్తులుగా తయారౌతారు.
12. పెంపుడు జంతువులు పెంచుకొనివ్వండి.

## : కార్యకర్తలు ఓపిగ్గా ఉండాలి.. వచ్చే రోజులు మనవే: మాజీ మంత్రి మల్లారెడ్డి



సత్యమేవ జయతే – మేడ్చల్ మేడ్చల్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, గోధుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య, మాజీ పంచాయతీ సభ్యులు తుడుం శ్రీనివాస్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మల్లారెడ్డిని శనివారం నాడు కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. గ్రామాల్లో పనులు పూర్తిగా ఆగిపోయాయని మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తప్పు చేశామని పశ్చాత్తాపం చెందుతున్నారని అన్నారు. బంగారం లాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దించి.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే బతుకుదెరువే గగనమైపోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రజల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకం పోయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడలంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలందరూ ఓపిగ్గా ఉండాలని మల్లారెడ్డి సూచించారు. వచ్చే రోజులు మనవేనని.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

## బ్రహ్మోత్సవాల్లో పల్లకీ మోసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు , ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమారాచార్యులు, విజయ్ స్వాముల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భాస్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.

# 13 నెలలు..ఏడు హామీలకోసం ఉద్యమం

**-% కేంద్రమంత్రితో చర్చలకు పిలిచి..మరోవైపు అన్నదాతపై అరాచకం**

**%-% శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో రైతు శిబిరాల తొలగింపు**

**%-% రోడ్లపై చెల్లాచెదురుగా వస్తువులు**

**%-% పోలీసుల అదుపులో వందమంది రైతులు, రైతు నేతలు**

**%-% సమర్ధించుకున్న పంజాబ్ మంత్రి**




సత్యమేవ జయతే – న్యూఢిల్లీ

న్యూఢిల్లీ : 13 నెలల తర్వాత.. శంభు సరిహద్దు ప్రయాణికుల కోసం తెరిచారు. దాదాపు 404 రోజుల తర్వాత పంజాబ్, అంబాలా మార్గంలో వాహనాలు నడుస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఏడు హామీల కోసం రోడ్డెక్కిన అన్నదాతల్ని.. ఎలాగైనా దెబ్బకొట్టాలన్న కేంద్రం వ్యూహం ఫలించింది. ఓ వైపు రైతు నేతలతో చర్చలకు రమ్మని పిలిచి.. సరిగ్గా వారు లేని సమయం చూసుకుని జేసీబీలతో పోలీసులు రెచ్చిపోయారు. శంభు ,ఖనౌరి సరిహద్దుల నుంచి రైతులను తొలగించి, బుల్డోజర్ల సహాయంతో అక్కడి తాత్కాలిక నైట్ షెల్టర్లను కూల్చివేసారు. ఈ మార్గంలో రైతులు దాదాపు 13 నెలలుగా నిరసనలు చేస్తున్నారు. గతేడాది నవంబరు 26 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు డాక్టర్ల బృందం పర్యవేక్షిస్తోంది. కాగా రైతు ఆందోళనల నేపథ్యంలో రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్‌ను జలంధర్ లోని పిమ్స్ (పంజాబ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)కి పంజాబ్ పోలీసులు తరలించారు. గురువారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఆయనను ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఆసుపత్రి వెలుపల భారీగా పోలీసు బలగాలు మోహరించాయి.కాగా, బుధవారం రైతులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన బాట పట్టారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో నిరసనలు చేపట్టిన రైతులను పోలీసులు బలవంతంగా తరలించడాన్ని భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) రైతు సంఘం నేత రాకేశ్ తికాయత్ ఖండించారు. ఒకవైపు రైతు డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలు జరుపుతోంది. మరోవైపు నిరసన చేస్తున్న రైతుల్ని అరెస్టు చేస్తోంది. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.మరోపక్క వందమందికి పైగా రైతులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని రైతు సంఘాలు తెలిపాయి. ఇదిలావుండగా శంభు, ఖానౌరి ఏరియాల్లో మకాం వేసి ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తున్న రైతులను పంజాబ్ పోలీసులు బలవంతంగా తరలించి, నిరసన ప్రాంతాల్లో రోడ్లను క్లియర్ చేస్తున్నారు. సరిహద్దులను తిరిగి తెరవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పంజాబ్ మంత్రి హర్పాల్ సింగ్ చీమా సమర్ధించుకున్నారు. కాగా కాంగ్రెస్, అకాలీదళ్ నేతలు మాత్రం ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వంతో రైతు నేతల తదుపరి దఫా చర్చలు మే 4న జరగనున్నాయి.

**పోలీసుల అరాచకం, అణచివేత**

తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలు, వేదికలను తొలగించిన వెంటనే రెండు హైవేలపైనా రాకపోకలకు మార్గం సుగమం చేస్తామని పోలీసులు చెప్పారు. రైతులు పెట్టుకున్న ట్రాలీలను, ఇతర వాహనాలను అక్కడ నుంచి తీసివేస్తున్నారు. పోలీసుల అణచివేత చర్యలతో శంభు సరిహద్దు ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. బుధవారం వరకు ఈ తాత్కాలిక నిర్మాణాలు, ట్రాలీలే రైతులకు ఆశ్రయం కల్పించాయి. కానీ గురువారం నాటికి ఒక్కసారిగా అవన్నీ నేలమట్టమయ్యాయి. ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు వీలుగా జెసిబి యంత్రాలతో వాటన్నింటినీ శిధిలాల గుట్టగా మార్చేశారు. వంటకు ఉపయోగించే పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, టీ కెటిళ్ళు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, కుర్చీలు, టేబుళ్ళు, పరుపులు, బట్టలు ఇలా గతేడాది ఫిబ్రవరి నుండి రైతులు ఉపయోగించిన ప్రతీ వస్తువూ రోడ్లపై చెల్లాచెదురుగా పడి వున్నాయి. తమకు ముందుగా ఎలాంటి సమాచారం అందించలేదని, అకస్మాత్తుగా పోలీసులు వచ్చి విధ్వంసానికి దిగారని రైతు నేత ఒకరు చెప్పారు. పోలీసులు ఈ చర్యలకు దిగడానికి ముందుగా భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. అందులో అంబులెన్సులు, బస్సులు, అగ్నిమాపక యంత్రాలు, అల్లర్ల నిరోధక బృందాలు వున్నాయి. దాదాపు 3వేల మంది పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అక్కడ నుండి ఖాళీ చేయడానికి రైతులకు కేవలం పది నిముషాలు సమయమిచ్చారు. లేనిపక్షంలో వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో తరలిస్తామని హెచ్చరించారు.

**పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ నిరసన**

కాగా పోలీసుల అణచివేత చర్యలపై పార్లమెంట్ ఆవరణలో పంజాబ్ కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలియచేశారు. వారిని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కలిసి మాట్లాడారు. రైతు వ్యతిరేక పార్టీలు రెండూ చేతులు కలిపాయని కాంగ్రెస్ విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తొలుత పంజాబ్ ప్రభుత్వం చర్చల కోసం రైతులను పిలిచి తర్వాత వారిని నిరసన శిబిరాల నుంచి బలవంతంగా వెళ్ళగొట్టారని విమర్శించారు. కాగా, రైతులపై దాడులకు దిగారంటూ ఆప్, బిజెపి ప్రభుత్వాలపై తీవ్రంగా ధ్వజమెత్తింది. ఈ వెన్నుపోటు చర్యలకు పంజాబ్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారని కాంగ్రెస్ నేత సుప్రియ శ్రినెట్ హెచ్చరించారు.పంజాబ్, హర్యానాల మధ్య శంభు (శంభు– అంబాలా), ఖానౌరి (సంగ్రూర్– జింద్) సరిహద్దు పాయింట్ల వద్ద రైతులు గత ఏడాది శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఢిల్లీకి వారు చేపట్టిన ప్రదర్శనను భద్రతా బలగాలు భగం చేయడంతో గతేడాది ఫిబ్రవరి 13న ఈ నిరసన ప్రారంభమైంది. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీని కల్పించడంతో సహా పలు డిమాండ్లు నెరవేర్చాలని రైతులు కోరుతున్నారు.

**ధర్నాలకు పిలుపు**

పోలీసుల అణచివేత చర్యలను కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ (కేఎంఎస్‌సీ) నాయకుడు సత్నాం సింగ్ పన్నూ తీవ్రంగా ఖండించారు. కేంద్రంతో కుమ్మక్కైన పంజాబ్ ప్రభుత్వం రైతులపై అణచివేతకు పాల్పడుతోం దని విమర్శించారు. వెంటనే సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చాల నేతృత్వంలో రైతులు ధర్నాలకు పిలుపిచ్చారు. పంజాబ్, ఇతర రాష్ట్రాల్లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల వెలుపల ధర్నాలు చేపట్టాలని రైతు సంఘాలు పిలుపిచ్చాయి. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని కర్నాల్ నివాసం వెలుపల రైతులు ధర్నా చేశారు. ఫిరోజ్‌పూర్‌లో డిసి కార్యాలయం వెలుపల కూడా రైతులు నిరసనలు చేపట్టారు. అయితే రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం మాత్రమే పరిష్కరించగలదని ఆప్ నేత సందీప్ పాథక్ వ్యాఖ్యానించారు.

## సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం.. కేసీఆర్ కీలక వ్యాఖ్యలు





సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు కేసీఆర్. 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. ఇవాళ మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు.

ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

## డీలిమిటేషన్‌పై సమరం.. చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల సమావేశం

సత్యమేవ జయతే – చెన్నై చెన్నై : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై చర్చించేందుకు తమిళనాడులోని అధికారపక్షం డీఎంకే శనివారం దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో నిర్వహించిన ఈ సమావేశానికి ఏడు రాష్ట్రాల రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం హాజరైంది.

ఈ సమావేశంలో డీలిమిటేషన్ ప్రభావంపై సుదీర్ఘచర్చలు జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధానాన్ని ఎండగట్టి, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో కేటీఆర్ ప్రత్యేకంగా ప్రసంగించి డీలిమిటేషన్ వల్ల కలిగే నష్టాలను వివరించనున్నారు. చెన్నై సమావేశం ద్వారా ఒక నిర్ణయం తీసుకుని, భవిష్యత్తులో ఒక కూటమిగా నిలిచి ఈ అన్యాయాన్ని సమిష్టిగా ఎదుర్కోనున్నాయి. ఈ సమావేశం ద్వారా దక్షిణాది రాష్ట్రాల ఐక్యత మరింత బలపడుతుందని, భవిష్యత్ రాజకీయాల్లో ఇది ఒక కీలకమైన మలుపు కావొచ్చని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి.

చెన్నై సమావేశం ద్వారా ఈ అంశంపై మరింత స్పష్టత రానుందని, దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి కేంద్రాన్ని ఒత్తిడికి గురి చేస్తాయని



బీఆర్ఎస్ పార్టీ విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ నేతలు కేటీఆర్‌తోపాటు రాజ్యసభలో పార్టీ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు హాజరుకానున్నారు. అంతేకాదు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# అంబేద్కర్ విగ్రహానికి తాళమా? ఇది ప్రజాస్వామ్యమా?: ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

**- రైతుబంధు పథకంతో కేసీఆర్ సారు దేవుడైండు**

**- ఫ్యూచర్ సిటీకి, అమరావతికి ఏదో బంధం కనిపిస్తున్నది**

**- మండలిలో ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వ్యాఖ్యలు**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించారని చెప్పి జనం చూడకుండా విగ్రహం గేటుకు తాళం వేయటం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నిలదీశారు. శాసనమండలిలో శుక్రవారం రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. జనసంఘ్‌కు చెందిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, రిపబ్లికన్ పార్టీకి చెందిన అంబేద్కర్ భిన్న భావజాలాలు గల వ్యక్తులని, ఆ ఇద్దరు ఒకే వేదిక మీద మాట్లాడుతున్నప్పుడు ఒకరి అభిప్రాయాన్ని మరొకరు గౌరవించుకున్నారని చెప్పారు. అది భారతీయ ప్రజాస్వామ్యానికి ఉన్న లక్షణమని అన్నారు. సరిగ్గా దానికి భిన్నంగా అంబేద్కర్ విగ్రహానికి తాళం వేస్తే ఏ రకమైన ప్రజాస్వామ్యం అని అనుకోవాలని నిలదీశారు. తమిళనాడులో జయలలిత పెట్టిన అమ్మ క్యాంటీన్‌ను స్టాలిన్ తొలగించలేదని, ఆమె ఫొటోతోనే కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు.

- రైతుభరోసా అందరికీ ఇవ్వాలి

రైతుబంధు పథకంతో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతలకు దేవుడు అయిండని గోరటి వెంకన్న కొనియాడారు. 'ఆరు అరకలు కట్టే పెద్ద రైతులు కూడా, అరటెద్దును అమ్మి అరువుకిచ్చిరి పొలము' అని తాను రాసిన పాట పాడి వినిపించారు. ఇదే సభలో రైతుబంధు మీద తాను కొంత వ్యతిరేక భావంతో మాట్లాడినట్టు గుర్తుచేసుకున్నారు. కానీ 20 ఎకరాలు ఉన్న రైతుకు కూడా తప్పకుండా రైతుబంధు ఇవ్వాలని ప్రతిపాదించారు. బంజరు భూములు, బీడు భూములు, రియల్ ఎస్టేట్ భూములను రైతుభరోసా నుంచి మినహాయించవచ్చని, కానీ ఐదు ఎకరాలకు మించిన రైతులకు భరోసా ఇవ్వం అనటంలో అర్థం లేదని అన్నారు. రైతు భరోసాకు రూ.50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 'గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై పోయిందని, రైతుల దగ్గర పైసలుంటే సాగు మీద పెట్టుబడి పెడుతరని, రైతుబంధు పథకంతోనే సారును (కేసీఆర్) రైతులు దేవుడని పొగుడుతున్నరని' చెప్పారు.

- ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల ఘనత కేటీఆర్‌దే

పదేండ్ల క్రితం 2014లో రెండు లక్షల మందికి ఉపాధి కల్పించిన ఐటీ రంగం.. 2023 నాటికి 10 లక్షల మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగిందని, అది కేటీఆర్ గొప్పతనమని గోరటి వెంకన్న కొనియాడారు. దీన్ని ఇప్పటి ప్రభుత్వం మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించిన ఘనత కేటీఆర్‌దే అన్నారు. ఆనాడు సీఎంగా ఉన్న చంద్రబాబు నగరాలు గొప్పవి.. పల్లెలు పనికిరావని అన్నారని, వైఎస్సార్ సీఎంగా వచ్చాక పల్లెలకు ప్రాముఖ్యత ఇచ్చారని, కానీ కేసీఆర్ సీఎం అయ్యాక అటు పల్లెలు, ఇటు పట్టణాలు రెండింటి సమ్మిళిత అభివృద్ధిని చేసి చూపించారని వివరించారు. ఫార్మా హబ్‌ను, ఫ్యూచర్‌సిటీని కలిపి పెడతామనటంలో ఏదో కిరికిరి కనిపిస్తున్నదని అనుమానం వ్యక్తంచేశారు. అమరావతికి, ఫ్యూచర్‌సిటీకి మధ్య ఏదో సంబంధం కనిపిస్తున్నదని అన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ మూలాలు అమరావతికి దగ్గరగా ఉన్నాయని ఆరోపించారు.

# అకాల వర్షం.. అపార నష్టం.. రైతన్నపై ప్రభుత్వమే కాదు ప్రకృతీ పగబట్టినట్టుంది!

**వాలిన చేను.. కూలిన రైతు**


**- ఐదు ఉమ్మడి జిల్లాల్లో అకాల వర్షం.. దెబ్బతిన్న పంటలు**

**- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వాన**

**- పలు పంటలకు తీవ్ర నష్టం.. మరో 3 రోజులు వడగండ్ల వర్షాలు**

**- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి**





సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కురిసిన వానకు వరి నేలవాలింది. వడగండ్లకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వమే కాదు అటు ప్రకృతి కూడా రైతన్నపై పగబట్టినట్టుంది. సర్కారు వైఫల్యంతో సాగునీటి సంక్షోభం ఏర్పడి ఒక వైపు పంటలు ఎండిపోతుండగా.. మరోవైపు వడగండ్ల వానలు దాపురించాయి. నీళ్లు లేక పంట ఎండుతుండగా, అంతో ఇంతో పండుతుందనుకున్న పంటలపై శుక్రవారం రాళ్లవాన పడింది. దాదాపు 5 ఉమ్మడి జిల్లాల్లో కురిసిన రాళ్లవానతో అనేక ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. పొట్టకొచ్చి ఈనే దశలో ఉన్న వరి, మక్కజొన్న తదితర పంటలు వడగండ్ల దెబ్బకు నేలకొరిగాయి. కొన్నిచోట్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం, మక్కలు తడిపోయాయి.

మామిడి నేలరాలింది. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రహదారుపై పడ్డాయి. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఈదురుగాలులతో వర్ష బీభత్సం సృష్టించింది. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భారీ వర్షం పడింది. జగిత్యాల జిల్లా మేడిపల్లిలో, మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట, దండేపల్లిలో వడగండ్ల వాన కురిసింది. కాగజ్‌నగర్‌లోని దుకాణాలపై కప్పులు ఎగిరిపడ్డాయి. పెద్దపల్లి జిల్లా మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం వ్యాప్తంగా మోస్తరు వాన కురిసింది.

మెదక్ పట్టణంతోపాటు, మెదక్ రూరల్, పాపన్నపేట కోల్చారం మండలాల్లో వర్షం పడింది. మెదక్-హైదరాబాద్ రోడ్డుపై చెట్టు పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. మెదక్ పట్టణం జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లోని సామగ్రి ధ్వంసమైంది. పోతంశెట్టిపల్లి వైన్స్ సమీపంలో కరెంటుపోలు విరిగిపడి ఓ వ్యక్తికి రెండు కాళ్లు విరిగాయి. 108లో మెదక్ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లి మండలం వాడి, లింగంపేట మండలం లింగంపల్లి, పోతయిపల్లిలో పిడుగులు పడి రెండు గేదేలు, మూడు గొర్రెలు మృతి చెందాయి. జగిత్యాల జిల్లాలో భారీ వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో ఈదురుగాలుల వాన కురిసింది. చొప్పదండి వ్యవసాయ మారెట్లో నిల్వ చేసిన మొకజొన్న ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో మిరుదొడ్డి, దుబ్బాక, దౌల్తాబాద్, తొగుట మండలాల్లో వడగండ్లు పడ్డాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. శనివారం ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో వడగండ్ల వానల పడనుండడంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

- మూడ్రోజులు వడగండ్ల వానలు..

ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడ్రోజులపాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు అంచనా వేసింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. మార్చి 24 నుంచి పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని వెల్లడించింది.తెలంగాణలో ఒకవైపు వరిపంట కోతలకు సిద్ధమవుతుండగా మరోవైపు నీళ్ల కొరతతో చివరి తడులకు నీరందడం లేదు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఎండిన వరి పొలంలో రైతు భూక్య రమేశ్ నాయక్ అసలే రకరకాల సమస్యలతో లబోదిబోమంటున్న రైతన్న పాలిట చెడగొట్టు వానలు పిడుగుపాటులా మారాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంబండర్‌పల్లి గ్రామ శివారులో రాళ్లవానకు నేలకొరిగిన వరి

# సీఎంఆర్ చెక్కు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పట్లోల శివశరణ్



సత్యమేవ జయతే:వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మర్వేల్లి గ్రామానికి చెందిన కర్రోళ్ల అంజన్న మరియు మల్లుగాల నర్సయ్య ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం సీఎంఆర్ దరఖాస్తు చేసుకోగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారం తో మంజూరైనటువంటి చెక్కును శనివారం మర్వేల్లి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ పట్లోల శివశరణ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అడగగానే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసిన కర్రోల సురేష్, మళ్ళుగల నర్సయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

# కడెం ప్రాజెక్టులో తగ్గుతున్న నీటిమట్టం.. ఆందోళనలో ఆయకట్టు రైతాంగం



సత్యమేవ జయతే : కడెం ప్రాజెక్టు

కడెం ప్రాజెక్టు : మార్చి మాసంలోనే భారీగా ఎండలు పెరగడంతో కడెం ప్రాజెక్టు , చెరువుల్లో నీటిమట్టం తగ్గుముఖం పడుతున్నాయి. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 684 అడుగులు (4.237టీఎంసీల) వద్ద ఉంది. అయితే ఇప్పటికే నీటిమట్టం తగ్గడంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు చివరి వరకు నీరు అందుతుందా అనేది ప్రశ్నర్ధాకంగా మారింది. ఎస్సారెస్పీ నుంచి కొన్ని రోజుల పాటు సరస్వతి కాలువ ద్వారా నచ్చన్‌ఎల్లాపూర్ మీదుగా కడెం ప్రాజెక్టులోకి నీటిని నింపే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం సదర్మాట్ కింద చివరి ఆయకట్టు వరకు నీటి సరఫరా లేకపోవడంతో మద్దిపడగ, ఎలగడప, పెత్తార్పు, చిట్యాల, లక్ష్మీసాగర్, పెద్దూర్‌తాండ గ్రామాల్లోని పొలాలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో వారబంధి పద్ధతిన ఆ గ్రామాలకు నీటిని అందిస్తున్నారు. దీంతో కడెంకు ఫీడింగ్ నిలిచిపోయింది.

అయితే ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో లేని కారణంగా కడెం ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న అధికారులు పంట చివరి వరకు నీటిని అందిస్తారా లేదా అనేది ప్రశ్నర్థకంగా ఉందని రైతులు వాపోతున్నారు. వరి పొట్ట దశలో ఉన్నందున ఏప్రిల్ చివరి వారం వరకు నిరంతరాయంగా సాగునీటిని అందిస్తేనే పంటలు చేతికొస్తాయని, ఎస్సారెస్పీ నుంచి కడెంకు నీటి సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. కుడి కాలువకు నిరంతరాయంగా నీటిని కొనసాగించిన అధికారులు కాలువను మూసివేశారు.

దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు పది క్యూసెక్కుల నీటిని అందించే కుడి కాలువను మూసివేసి, ప్రధాన కాలువకు 467 క్యూసెక్కుల నీటిని అందిస్తున్నారని, ఇలానే కొనసాగితే కుడి కాలువకు నీరు అందక కాలువ ఎత్తిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. గతంలో కుడి కాలువకు వారబంధి పద్ధతి అమలు చేయమని చెప్పిన అధికారులు ఇప్పుడు కాలువను మూసివేయడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ గవర్నర్ నరసింహన్ నివాసానికి కేటీఆర్



సత్యమేవ జయతే - చెన్నై

చెన్నై : తమిళనాడు రాజధాని చెన్నైలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తెలంగాణ మాజీ గవర్నర్ నరసింహన్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా నరసింహన్ దంపతులను కేటీఆర్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారి యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు.

కేటీఆర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఉన్నారు.

చెన్నైలో నిర్వహించిన డీలిమిటేషన్ సదస్సులో కేటీఆర్ పాల్గొని.. డీలిమిటేషన్ వలన దక్షిణాదికి జరగనున్న నష్టాన్ని అద్భుతంగా తెలియచెప్పిన సంగతి తెలిసిందే. ఇది కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. నిధులు కేంద్రీకృతం కావడంతో పాటు.. ఆర్థిక నియంతృత్వానికి దారి తీస్తుందని%ౌ% దక్షిణాది భవిష్యత్తును కాలరాస్తుందని కేటీఆర్ వివరించారు. దేశం ప్రజాస్వామిక దేశమైనా%ౌ% భిన్న అస్తిత్వాలు, సంస్కృతులు కలిగిన ఒక సమాఖ్య రాష్ట్ర అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించినందుకు ధన్యవాదములు..తెలిపిన మంగలి శేఖర్......



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... అసెంబ్లీ లో %దీజ% కులాలకు 42 % రిజర్వేషన్ కి చెట్టం చేసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించినందుకు కృతజ్ఞానతలు యువ నాయకులు మంగళి శేఖర్ అన్నారు.

వెనకబడిన తారగతులకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది ఈ చరిత్రక గట్టం ఈ నేల 17 నా తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది తెలంగాణ లో నీ వెనుక బడిన తరగతులు సెద్యూలు కులాల తెగలకు విద్యా సమస్తాల్లో సీట్లు రాష్ట్ర సర్వీస్ లో నియమకాలు గ్రామీణ పట్టణ స్థానిక సమస్తల రిజర్వేషన్లు 2025 బిల్లులో రెండింటిని ఆమోదించారు మార్చి 17 %దీజ% లకు చరిత్రాత్మక దినస్థావంగా చెప్పవచ్చును స్వతంత్ర భారతదేశంలో %ూ% పాలకుడు చేయని సాహసం మన తెలంగాణ సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు చేసారు బ్రిటీష్ పాలనలో 1931 లో చేసిన కులగణన 2025 వరకు మల్లి కులగనన జరగలేదు అనగరిన వర్గాలు కోల్పోయిన హక్కులను మా ఆది నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు భరత్ జోడో యాత్రలో లెవనేత్యడు ..

శాస్త్రియాంగ కులగణన

కులగనాన ను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేసింది 2024 నవంబర్ 6 నుంచి 8 వరకు తెలంగాణ లో నీ ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేసింది నవంబరు 9న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పిన సామగిక అర్థిక ఉపాధి విద్యా రాజకీయ కుల సర్వే ను గవర్నర్ ప్రారంబించారు సర్వే పూర్తికి 50 రోజుల సమయం పట్టింది1,15,71,457 కుటుంబాలు జాబితా చేస్తే 1,12,15,134, కుటుంబాలు పాల్గొన్నాయి 3,56,323 కుటుంబాలు సర్వే కు దురంగా ఉన్నాయి 3,54,77,554 మంది ఉంటే %దీజ% లు 1,64,09,179 (46.25%) ఎస్సీలు 61,84,319 (17.43%) %ూ% లు 37,76,588, (10.08%) ముస్లిం మొనార్టీ %ాజ% లు 8,80,424 (2.48%) %ాజ% లు 47,21,115 (13.31%) ఇందులో %ాజ% లు %దీజ% మొనార్టీ లు కె టాగిరి వారిగా %ూ% నుండి %జు% వారకి కలిపి 1,99,85,767 (56.33%) మంది ఉన్నారు %ాజ% లు మొయినార్టీ %ాజ% లు కలిసి 56,01,539 (15.78%) మంది ఉన్నారు ..2014 లో %ఖజ=% చెప్పిన సమగ్ర కులగణన లెక్కలు 1 రోజులో తుత్ మంత్రంగా చెప్పినారు వాటికి చెట్టాబద్దత శాస్త్రీయంగా జరగలేదన్నదీ వాస్తవం స్థానిక సమస్త ల్లో 42% రిజర్వేషన్ థో పాతు విద్యా .ఉద్యోగ .ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించాలని లక్ష్యం తో సీఎం రేవంత్ రెడ్డి గరు చెప్పిన కులగనన మాత్రమే శాస్త్రియం అయినది కావున మా వికారాబాద్ జిల్లా బీసీ కులాల తరుపున మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు మన నాయకుడు పేదల పెన్నిది బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకుడు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హృదయ పూర్వక దన్యవాదములు తెలిపారు.

సత్యమేవ జయతే



## ఎస్టీ హాస్టల్‌లో పురుగుల అన్నం.. రోడ్డెక్కిన విద్యార్థులు



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని ఆరోగ్య నగర్‌లో ఉన్న ఎస్టీ గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు ప్లేట్లు చేత పట్టుకుని ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేస్తూ బైఠాయించారు. నాణ్యమైన ఆహారం అందించ కుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని.. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుకునే విద్యార్థులకు కేటాయించిన ఈ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో తరచుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు సరైన వసతులు కూడా లేవని.. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. సంఘటన వివరాలను ఫోన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలియజేసి విద్యార్థులతో మాట్లాడించారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## అందానికి కీరా!



సత్యమేవ జయతే – ఆరోగ్య చిట్కాలు

వేసవిలో విరివిగా దొరికే కీరదోస.. మండే ఎండల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇటు ఆరోగ్యానికి భరోసా ఇవ్వడంతోపాటు.. అటు అందానికీ అండగా నిలుస్తుంది. ఇందులోని సహజసిద్ధమైన సుగుణాలు.. మేనికి కొత్త మెరుపును తీసుకొస్తాయి. కీరదోసను తీసుకోవడం, వీటితో తయారైన ఉత్పత్తులను వాడటం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.

ఎండలకు అలసిపోయిన కళ్లకు ఉపశమనం కలిగించడంలో, కళ్ల కింది నల్లటి వలయాలను నిర్మూలించడంలో కీరదోస సమర్థంగా పనిచేస్తుంది. కళ్లు ఉబ్బినట్టుగా ఉంటే.. కీరదోస ముక్కల్ని కళ్లపై కాసేపు పెట్టుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. అందుకే, ఎలాంటి ఫేషియల్ వేసుకున్నా.. కళ్లపై దోసకాయ ముక్కలు పెట్టుకోవడం మాత్రం కామన్. దోసకాయలో లభించే విటమిన్ కె.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. ఇందులోని విటమిన్ సి, విటమిన్ ఇ.. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తాయి.

కీరదోసలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచే లక్షణం ఉంటుంది. దాంతో ముడతలను తగ్గిస్తుంది. వృద్ధాప్య లక్షణాలను దూరం చేస్తుంది. దీన్ని రెగ్యులర్‌గా తీసుకుంటే.. ముఖం కాంతిమంతంగా, మరింత యవ్వనంగా కనిపిస్తుంది.

కీరదోసల్లో దాదాపు 95శాతం నీరే ఉంటుంది. ఇది ఎండలకు కందిపోయిన చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. చర్మం ఎర్రబడటాన్ని తగ్గిస్తాయి.

ఇందులోని హైడ్రేటింగ్ సుగుణాలు.. పొడి చర్మం సమస్యకు పరిష్కారం చూపుతాయి. చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.

మొటిమలను తగ్గించడంలోనూ దోసకాయ ముందుంటుంది. మొటిమల వల్ల కలిగే మంట, ఎరుపు, చికాకును తగ్గిస్తుంది. చర్మంపై ఉండే మృతకణాలను తొలగించి.. మూసుకుపోయిన చర్మ రంధ్రాలను తెరిపించే సహజమైన క్లెన్సర్‌గానూ పనిచేస్తుంది. భవిష్యత్తులోనూ మొటిమలు రాకుండా చూస్తుంది.

దోసకాయలో యాంటి ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలం. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడంలో సాయపడతాయి. చర్మంపై ఒత్తిడిని తగ్గించి.. గీతలు, ముడతలు, నల్ల మచ్చలు రాకుండా చూస్తాయి.

దోసకాయ తొక్కలో విటమిన్ కె, విటమిన్ సి, కాల్షియం, పొటాషియం, పీచు అధికంగా లభిస్తాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. కాబట్టి, కీరదోసలను తొక్కతోనే తినేయడం మంచిది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## జూకల్ గ్రామంలో దొంగల హల్ చల్

సత్యమేవ జయతే బినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మండలం జూకల గ్రామంలో శుక్రవారం గుర్తు తెలియని దొంగలు బిసి కాలనీలో గిరిజన తండాలో తాళాలు వేసిన ఇల్లా తాళాలను పగలగొడుతుండగా చుట్టుపక్కల ఇండ్ల యజమానులు లేసి అల్లరి చేసే సమయంలో కుక్కలు మొరగడంతో దొంగలు పారిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు మూడు ఇండ్లలో దొంగతనాలు చేసేందుకు దొంగలు ప్రయత్నం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు ఈ విషయంలో గ్రామస్తులు జాగ్రత్త ఉండాలని గ్రామ కార్యదర్శి దృష్టికి తేగా వాస్తవమని కార్యదర్శి అలంకరించారు

## చినుకు పడితే అంతా చీకటే.. రోజుకు 10 నుంచి 15 సార్లు కరెంటు కోతలు



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : గత ఏడాదిన్నర క్రితం కరెంటు పోతే వార్త .. ఇప్పుడు కరెంటు వస్తే వార్తలా మారింది పరిస్థితి. వేసవి కాలం ఆరంభం నుంచి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ వట్టి నాగులపల్లి తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరాలో నిరంతరం అంతరాయం ఏర్పడుతుంది. రోజుకు కనీసం 10 నుంచి 15 సార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో ఇంట్లో కరెంటు లేక ఫ్యాన్లు తిరగక ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరై ఎ ో త ు ు ా ు ం ు . ఎందుకు ఇలా కరెంటు కోతలు జరుగుతున్నాయని సంబంధిత అధికార యంత్రాంగాన్ని అడిగేందుకు ఫోను చేస్తే వారు ఫోను ఎత్తడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. సరిగ్గా ఏడాదిన్నర క్రితం వేసవికాలంలో క్షణం పాటు కూడా కరెంటు పోయిన దాఖలాలు కనిపించలేదని ఇప్పుడు ఎందుకు కోతలు జరుగుతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం రాత్రి చిన్నపాటి చినుకులతో వర్షం పడటంతో ఈ ప్రాంతంలో రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ప్రత్యామ్నాయ మార్గంగా విద్యుత్ సరఫరాను అందించిన సిబ్బంది తెల్లవారిన తర్వాత విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందంటూ రోజుకు 10 నుంచి 15 సార్లు సరఫరా ట్రిప్ అవుతున్నట్లు సిబ్బంది తెలిపారు. ఎందుకు ఇలా జరుగుతుందో ముందస్తుగానే చర్యలు తీసుకోవలసిన విద్యుత్ శాఖ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ప్రజలు అంటున్నారు. మొన్నటి వరకు విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు ఆలుతున్నాయంటూ గత మూడు మాసాలుగా ట్రీ కటింగ్ పేట విద్యుత్ సరఫరాను గంటల తరబడి నిలిపివేసిన అధికారులు ఇప్పుడు చిన్నపాటి చినుకుల వర్షం కురిస్తేనే విద్యుత్ సరఫరా ఆగిపోయిందని తెలపడం వారి పనితనానికి నిదర్శనమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు మాసాలుగా చెట్ల కొమ్మలు మరకవేత్తల కోసం ప్రత్యేక డ్రైవ్ను నిర్వహించిన ఇదే యంత్రాంగం ఇప్పుడు చిరు గాలులతో కురిసిన వర్షానికి విద్యుత్ సరఫరా ట్రిప్ అవుతుందని తెలుపుతున్నారంటే భవిష్యత్తులో కురిసే భారీ వర్షాలకు ఏ విధమైన ముందస్తు చర్యలను ఈ అధికారులు తీసుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే రోజుకు దాదాపు గంట నుంచి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేసే చర్యల్లో భాగంగానే ఈ పరిస్థితులను ప్రజలకు అలవాటు చేసేందుకు అంతరాయం పేరిట విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిసింది. మండుతున్న ఎండలో వైపు కరెంటు లేక మరోవైపు పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు ప్రతిరోజు ఉడకపోతకు ముఖ్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఈ ప్రాంతంలో కొనసాగుతున్న విద్యుత్ సరఫరా అంతరాయం పై చొరవ చూపాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గొంతు తడవాలంటే పొదుపు చేయాల్సిందే..!

### - ముదురుతున్న ఎండలు.. అడుగంటుతున్న భూగర్భ జలాలు

### - ఉచిత మంచినీటి పథకాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. నేడు ప్రపంచ నీటి దినోత్సవం



– ఇది యంత్రాంగం వైఫల్యం%ా%

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరబాద్ : హైదరాబాద్ మహా నగరంలో జలమండలి రోజుకు సుమారు 560 మిలియన్ గ్యాలన్ల నీటిని తీసుకువస్తున్న జలమండలి చివరి వినియోగదారుడి వరకు ఆ జలాలను అందిస్తున్నదా? ఏమో%ా% సాధారణంగా ఉండే సరఫరా నష్టం (సప్లయి లాస్) 7–10 శాతం తీసివేస్తే మరో 20–25 శాతం వరకు నీటి పరిమాణం అసలు లెక్కల్లోకి రావడంలేదనేది (అన్ అకౌంటబుల్ వాటర్) ఓ అంచనా. ఇందులో నీటి చౌర్యమెంత? వృథాగా పోయేది ఇ ం ా s ం త ? ?

ఇది సామాన్యుడి నిర్లక్ష్యం%ా

%హైదరాబాద్ మహా నగరంలో జలమండలి వివిధ నీటి వనరుల ద్వారా సేకరించి సరఫరా చేస్తున్న మంచినీటి కోసం కిలో లీటరుకు (వెయ్యి లీటర్లు) సరాసరిన రూ.30–40 వరకు ఖర్చు చేస్తుందని అంచనా. మరి ఇంత విలువైన జలాలు సామాన్యుడి గొంతు తడపాలి. కానీ రోజూ నగరవాసులు వృథా చేస్తున్న నీటి పరిమాణం ఎంతో తెలుసా?! ఆ పరిమాణంతో ఒక వరంగల్ పట్టణంగానీ కరీంనగర్ పట్టణంగానీ నీటి అవసరాలను తీర్చవచ్చని నిపుణులు చెబుతున్నారు.

అసలే ఎండలు మండి నానాటికీ భూగర్భజలాలు అడుగంటుతున్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమూ తోడై నదీజలాలు సైతం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. అందుకే నేడు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నగరవాసులు నీటి వృథాపై స్వీయ నియంత్రణగా ప్రతిజ్ఞ తీసుకుని పొదుపు పాటిస్తేనే రానున్న 2–3 నెలల కీలక సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా గొంతు తడుస్తుంది.

ఒకనాడు చెంతనున్న జంట జలాశయాల నుంచి తాగునీటిని అందుకునే హైదరాబాద్ మహా నగరానికి ఇప్పుడు మంజీరా, కృష్ణా, గోదావరిజలాలను తరలిస్తున్నా దాహార్తిని పూర్తిగా తీర్చలేని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో అనేక బృహత్తర లక్ష్యాలను అధికారులు కాగితాలపైనే కాకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేస్తే సమస్య తీవ్రతను చాలావరకు తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

కాంక్రీట్ జంగిల్‌లా మారిన హైదరాబాద్‌లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పక్కాగా అమలు చేయాలనే లక్ష్యం సమస్యలు తెరపైకి వచ్చినపుడే తప్ప మిగిలిన సమయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనిని వంద శాతం అమలు చేస్తేనే భావి తరాలకు భూగర్భజలాలు అందుతాయి.

వివిధ వనరుల ద్వారా నీటిని తరలిస్తున్న జలమండలి ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో నీటి వృథా, చౌర్యాన్ని దాదాపు పూర్తిస్థాయిలో అరికట్టే అవకాశాలు ఉన్నాయి. కానీ దశాబ్దాలుగా ఇంకా 30–40 శాతం అన్ అకౌంటబుల్ వాటర్ ఉండటం బోర్డు నిర్వహణలో వైఫల్యానికి నిదర్శనం. ఫలితంగా డిమాండుకు సరిపడా సరఫరా కనిపించక కొత్త మంచినీటి పథకాలకు వేల కోట్ల రూపాయలను వెచ్చించాల్సి వస్తున్నది. వీటి కోసం ప్రభుత్వాల ఒత్తిడి మేరకు సంస్థలు వినియోగదారుల ముక్కుపిండి లోటును పూడ్చుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అందుకే ఇప్పటికైనా దీనిని 15 శాతం లోపునకు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉంది.

సామాన్యుడికి ఉచితంగా తాగునీటిని పొందడమనేది హక్కు. అందుకే కేసీఆర్ ప్రభుత్వం నగరంలోని ఎనిమిది లక్షల మందికి పైగా నిరుపేద కుటుంబాలకు 20వేల లీటర్ల వరకు ఉచిత తాగునీటి పథకాన్ని అమలు చేసింది. కానీ ఇప్పుడు ఆ పథకానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తున్నది. ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయడంలేదనే సాకుతో క్షేత్రస్థాయిలో ఆయా కుటుంబాల నుంచి నీటి బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అందుకే నీటి వృథాను అరికట్టడం ఎంత ప్రధానమో%ా% సామాన్యుడి హక్కును కాపాడటానికి సైతం జలమండలి అంతటి ప్రాధాన్యం ఇవ్వాలి.

## నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణుల విద్యుత్ బిల్లు సమస్యల పరిష్కారం కోసం జిల్లా విద్యుత్ అధికారి శ్రీనాథ్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నాగభూషణం పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు మేలు చేసేందుకు హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. కానీ విద్యుత్ బిల్లులు మాత్రం వేలల్లో వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు బిల్లులు అడగటం లేదని, కానీ నెల నెల విద్యుత్ బిల్లులు వేలల్లో రావడం వల్ల షాపుల యజమానులు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమస్యని పరిష్కరించాలని జిల్లా విద్యుత్ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా విద్యుత్ అధికారి సానుకూలంగా స్పందించారని నాయి బ్రాహ్మణుల సమస్యను పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, కోశాధికారి సత్యం, సంగారెడ్డి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు



## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా ఫూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# మాతృత్వాన్ని ఆస్వాదించాలంటే..

మాతృత్వాన్ని ఆస్వాదించాలంటే..
సత్యమేవ జయతే - లైఫ్ స్టోరీస్
'జెన్-జెడ్' అంటేనే.. హడావుడి జీవితం! అస్తవ్యస్తమైన జీవన విధానం! ఉద్యోగాల్లో నైట్ షిఫ్టులు.. అర్ధరాత్రి పార్టీలు.. నిద్రలేని రాత్రులు.. అన్నీ కలిసి ఈ తరానికి శాపంగా మారుతున్నాయి. వారిని సంతానానికి దూరం చేస్తున్నాయి. ఈ క్రమంలో.. నేటి యువతరం జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.



- ఆలస్యం.. విషం!
సంతానోత్పత్తిలో వయసుదే కీలక పాత్ర! కానీ, ఉన్నత చదువులు, ఉద్యోగ లక్ష్యాలు.. ఇలా అనేక కారణాలతో 'జెన్-జెడ్'లో చాలామంది పెళ్లిని, ఆ తర్వాత పిల్లల్నీ వాయిదా వేస్తున్నారు. అయితే, ఒక నిర్దిష్ట వయసు తర్వాత సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. మహిళల్లో 35 ఏళ్లు దాటితే.. ఆకస్మిక గర్భస్రావాలు, ఇతర సమస్యలు, పిల్లల్లో జన్యుపరమైన రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇలాంటివారు ముందుగానే ఆధునిక పద్ధతుల్లో అండాలను సంరక్షించుకోవాల్సిందే!

- అధిక బరువుతో అనర్థం!
నేటి తీరికలేని జీవనశైలితో చాలామంది ఊబకాయం బారినపడుతున్నారు. మరికొందరు సైజ్ జీరో అంటూ.. కడుపు కట్టుకొని సన్నబడిపోతున్నారు. ఈ రెండూ సంతాన సాఫల్యతపై దుష్ప్రభావం చూపేవే! తక్కువ బరువు.. అండాశయాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండానే ప్రసవమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇక ఎక్కువ బరువుంటే.. రుతుచక్రం దెబ్బతింటుంది. గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది. సంతాన సాఫల్యత కోసం బరువును అదుపులో ఉంచుకోవాల్సిందే!

- ఆహారం.. హాహాకారం!
ఇంటివంట అంతగా రుచించని తరం. 'టిఫిన్ బాక్స్' అంటేనే.. అదేదో వింత వస్తువు అన్నట్టు చూసే జనం. బయటికెళ్లారంటే.. బయటి ఫుడ్ తినాల్సిందే అనేరకం! కానీ, జంక్‌ఫుడ్‌లో ఉండే చెడు కొవ్వులు.. మహిళల రుతుచక్రానికి అంతరాయం కలిగిస్తాయి. పునరుత్పత్తి హార్మోన్లపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. అయితే, సంతానోత్పత్తి మెరుగుపడాలంటే.. ఆహారంలో తృణధాన్యాలు, చేపలు, కూరగాయలను భాగం చేసుకోవాల్సిందే!

- నిద్రాభంగం!
ఉద్యోగులకు నైట్ షిఫ్టులు, యువతకు లేట్‌నైట్ పార్టీలు.. కారణాలు ఏవైతేనేం, ఈతరం కుర్రకారుకి రాత్రినిద్ర కరువైపోతున్నది. నిద్రలేమి.. సంతానోత్పత్తిపై దుష్ప్రభావం చూపుతుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి.. వంధ్యత్వానికి కారణం అవుతున్నది. మెరుగైన సంతానం కావాలంటే.. ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల నిద్రపోవాల్సిందే!

- ఇతర అలవాట్లూ..
పొగతాగడం వల్ల ఆడవాళ్లలో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ఎక్కువగా కాఫీలు తాగినా.. పునరుత్పత్తి వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రోజుకు 100 ఎంజీ కంటే ఎక్కువగా కెఫీన్ తీసుకునేవారికి గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాల్లో తేలింది. ఇక ధూమపానం చేసే మహిళల్లో అండాశయ నిల్వలు తగ్గుతాయి. మానసిక, శారీరక ఒత్తిడితోపాటు వాతావరణ కాలుష్యం, సెల్‌ఫోన్ల అతివాడకం కూడా.. సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుందని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పండంటి బిడ్డను పొందాలంటే.. ఈ అలవాట్లను దూరం పెట్టాల్సిందే!
(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# అసంగటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయమంటే అరెస్టుల.

**ఉద్యమాలు అరెస్టులతో ఆపలేరు.**

**బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

**బి ముందస్తు అరెస్టులు నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం.**

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ అసంగటిత కార్మికులు తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ శుక్రవారం ఛలో హైదరాబాద్ నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ధర్నాకు అనుమతులు ఇచ్చినట్లే ఇస్తూ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచ్చేట్టని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మండిపడారు. శనివారం నర్సాపూర్ చౌరస్థలో



రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంగటిత కార్మికులు లేనిదీ ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడినుండి వస్తుందని, రాష్ట్ర ఆదాయని పెంచడం కోసం రేకలు ముక్కలు చేసుకొని కష్టపడుతున్న రవాణా రంగం కార్మికులు, హమాలీ కార్మికులకు ఎటువంటి సంక్షేమ బోర్డు లేకుండపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు అమలు చేయకపోయిను మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మూలంగా ఆటో కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందాన్నారు. సంవత్సరంకు 12 వేలు కార్మికులకు ఇస్తానని మోసం చేసిందని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అన్నారు. హమాలీ కార్మికులు లేనిదే ప్రభుత్వ గోదాములు, అనేక సూపర్ మాల్స్, అనేక ఎగుమతులు, దిగుమతులు జరగవని అలాంటి కార్మికులకు అనేక సంవత్సరలుగా ఉద్యమాలు చేసిన ప్రభుత్వాలు పటించుకోవడం లేదని మండిపడారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న సీఐటీయూ నాయకులను, కార్మికులను అక్రమంగా అరెస్టులు చేయడం మూలంగా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమాలను ఆపాలని చుసిన గత ప్రభుత్వాలను గాదె దించిన చరిత్ర కార్మిక ఉద్యమాలకు ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో అసంగటిత రవాణా రంగం, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# పూలే, అంబెడ్కర్ స్ఫూర్తితో కుల వివక్ష పై ప్రతి ఘటన పోరాటాలు

**-అంబెడ్కర్ అభయహస్తం కు నిధులు కేటాయించి అమలు చేయాలి**

**కెవిపిఎస్ డిమాండ్**

సత్యమేవ జయతే- కొండాపూర్‌కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)కొండాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కొండాపూర్ లో జరిగింది ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బా పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డా,, బి ఆర్ అంబెడ్కర్ వంటి మహా నీయుల స్ఫూర్తితో కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రతి ఘటన పోరాటలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన ఇంకా గ్రామాలలో కుల



వివక్షత,అంటరాని తనం కొనసాగడం చాలా బాధాకరమని ప్రభుత్వం చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఎస్ సి సంక్షేమనికి 40.232కోట్లు ప్రతిపదించారాని కానీ అంబెడ్కర్ అభయహస్తం కు ప్రతి సంవత్సరం 750కోట్లు కేటాయించి ప్రతి దళిత కుటుంబనికి 12లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారని కానీ అందుకానుగుణంగా నిధులు కేటాయించలేదని బడ్జెట్ సవరించి ఈ సంవత్సరం నుండి అమలు చేయాలనీ ఎస్ సి కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బ్యాంక్ లింకేజి లేకుండా 10లక్షల వరకు రుణాలు ఇవ్వాలని దళిత బస్తిలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలనీ ప్రతి నెల పౌర హక్కుల దినం జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం. మధుకర్, టీ. రాజు, సంజీవులు, ప్రవీణ్,వెంకన్న,రాజు, శివశంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగం లో ఉన్నత స్తానం లో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టం గా భావించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..శనివారం సాయంత్రం కల్లెక్ట్రేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు వికారాబాద్ జిల్లా లో ఒక సంవత్సరం ట్రిని కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని వెళ్ళుతున్న ఉమాహరతి వీడుకోలు సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా క్యాడర్ లో మంచి పోస్టింగ్ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగిగా సర్వీసు చేయడం అదృష్టమని , ప్రజలకు ఉపయోగపడే విదంగా పనులు చేసే నిర్ణయాలు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగిగా విదులలో చేరినప్పటి నుండి పదవి విరమణ పొందే వరకు కూడా అదే చిరునవ్వు తో పని చేయాలనీ , అసోషియేషన్ , మీడియా , ఉద్యోగులను కలుపుకొని ఫ్రెండ్లీ పరిపాలన అందించే విదంగా ముస్దుకెల్లలని , సర్వీసు తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులను చూడాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యు , మహిళా శిశు సంక్షేమ శాఖ



అధికారి గా మంచి సేవలు అందించారని , ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలని ,వికారాబాదు జిల్లా ను గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్బంగా అయన అన్నారు. ట్రిని కలెక్టర్ ఉమహరతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి అధ్వర్యంలో ఏ సమస్య రాకుండా శిక్షణ పూర్తి చేసుకున్నానని ,జిల్లా కలెక్టర్ గారు ముందు నుండి నమ్మకం తో పనులు చేయించరన్నారు. ఎం ఆర్ ఓ దౌల్తాబాద్ మూడు నెలలు,ఎం పి డి ఓ పరిగి ఒక నెల, శిశు సంక్షేమ శాఖ అధికారిగా రెండు నెలలు పూర్తి బాధ్యతలు నిర్వహించి, రెవెన్యు సర్వీసు నిర్వహించడం మంచి అనుభవం వచ్చిందని , ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు.
అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ , సుదీర్ ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఇ ఓ రేణుక దేవి,ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, హనుమంత్ రావు, జయసుధ ఈ సందర్బంగా ఆమె తో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేశారు. జిల్లా అధికారులు అభినందలను తెలిపి సన్మానం చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య...



సత్య మేవ జయతే
వికారాబాద్ జిల్లా.. ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా శనివారం మొమిన్ పేట్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేసిన గ్యాక్ ట్రస్టి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారి కుమార్తె గడ్డం అనన్య తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..? ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?




సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.
లి మోతాదు మించకూడదు..
బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

- పొట్టలోని అసౌకర్యానికి..
కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

- శిరోజాలు, చర్మానికి..
బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య చాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.
(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# నలుపు రంగు క్యారెట్లను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? అసలు వీటిని దూరం పెట్టకండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
క్యారెట్లు.. ఈ పేరు చెప్పగానే సహజంగానే చాలా మందికి నారింజ రంగులో ఉండే క్యారెట్లే గుర్తుకు వస్తాయి. కానీ క్యారెట్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. ముఖ్యంగా మనకు నలుపు రంగులో ఉండే క్యారెట్లు కూడా లభిస్తున్నాయి. ఈ క్యారెట్లలోనూ పోషకాలు అధికంగానే ఉంటాయి. వీటి రంగు కారణంగా ఈ క్యారెట్లను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ పోషక విలువలు మాత్రం సాధారణ క్యారెట్ కన్నా నల్ల రంగు క్యారెట్లోనే అధికంగా ఉంటాయి. నలుపు రంగు క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకుంటుంది.
లి రోగ నిరోధక శక్తికి..
నలుపు రంగు క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మాన్ని, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ సమస్యలు లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ క్యారెట్లలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం సమస్య నుంచి బయట పడవచ్చు. నలుపు రంగు క్యారెట్లలో పొటాషియం ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

- మలబద్దకం సమస్యకు..
నలుపు రంగు క్యారెట్లలో ఉండే ఫైబర్ సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తాయి. ఈ క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఈ క్యారెట్లను తినడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ క్యారెట్లలో ఉండే ఫైబర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

- మెదడు పనితీరుకు..
ఈ క్యారెట్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. మెదడు ఆరోగ్యానికి నలుపు రంగు క్యారెట్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిన తింటే మెదడు యాక్టివ్ గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. నలుపు రంగు క్యారెట్ల ద్వారా ప్రయోజనాలు పొందాలంటే వీటిని నేరుగా పచ్చిగానే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు కూడా అధికంగా లభిస్తాయి. ఈ క్యారెట్లతోనూ కూరలు చేసుకోవచ్చు. ఇలా నలుపు రంగు క్యారెట్ల వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.
(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

### కాస్మిక్ వెలుగుల జాడకై మరో ప్రయాణం



అనంత విశ్వరహస్యాలను అధ్యయనం చేయడమే అంతిమ లక్ష్యం గా ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి ఎంతోమంది శాస్త్రవేత్తలు తమ జీవితాలను త్యాగం చేశారు. తాజాగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా చేపట్టిన భారీ ప్రయోగం స్ఫియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీ మళ్ళీ యావత్ ప్రపంచానికి ఓ సరికొత్త సవాల్‌గా మారింది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో కాలిఫోర్నియా నుంచి స్ఫియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీను, నాలుగు ఉపగ్రహాలతో కలిపి నాసా విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది. అనంత విశ్వానికి సంబంధించిన పూర్తి ఖగోళ సమాచారం, అంతరిక్షపు పూర్తి చిత్రపటాన్ని మానవాళికి అందించే ప్రధాన లక్ష్యంతో ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ పనిచేస్తుంది. పాలపుంతల ఆవిర్భావం ఎలా జరిగింది? బిగ్ బ్యాంగ్‌కు సంబంధించిన కాస్మిక్ వెలుగుల జాడ ఎలా వుండేది? గెలాక్సీల సంఖ్య ఎంత? వంటి ఎన్నో సందేహాలకు త్వరలోనే మనం జవాబులు వెతకవచ్చు. ఇప్పటివరకు మన విజ్ఞానప్రగతి చూడని కొత్తకోణంలో విశ్వాన్ని ఆవిష్కరించబోతుంది ఈ ప్రయోగం. ఈ అబ్జర్వేటరీతోపాటు అంతరిక్షంలోకి వెళ్ళిన నాలుగు ఉపగ్రహాలు సూర్యుని ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం చేస్తాయి. మన సౌరకుటుంబానికి సూర్యుడే అధిపతి. సూర్యుని ఆవిర్భావంగురించి సమగ్ర శాస్త్రీయ సమాచారం పొందితేనే మనం విశ్వ సరిహద్దుల అంతాన్ని చూడగలం. అనంత శక్తి విషయంలో సూర్యుని ఉపరితలంపై జరిగే రసాయన చర్యలపై శాస్త్రవేత్తలకు ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలు శతాబ్దాలుగా ప్రయాణం చేస్తూనే వున్నాయి. ఏనాటికైనా సూర్యునిపై మనిషి అడుగులు పెట్టాల్సిన అవసరం కోసం మానవ ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతూనే వుంటుంది. 488 మిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ దాదాపు 500 కెజీల బరువు ఉంటుంది. కోన్ ఆకారంలో ఉండే ఈ అబ్జర్వేటరీ పరారుణ కిరణాల సాయంతో అందమైన అంతరిక్షాన్ని పరిశీలిస్తూ ఆరు నెలలకొకసారి తాను దర్శించిన ఖగోళ పటానికి సంబంధించిన 3డీ చిత్రాన్ని రూపొందిస్తుంది. టెలిస్కోప్ అబ్జర్వేటరీ అందించే ఖగోళ సమాచారం విశ్లేషణలో జేమ్స్ వెబ్ టెలిస్కోప్, హబుల్ టెలిస్కోప్‌లు కూడా సహాయకారిగా వుండబోతున్నాయి. స్ఫియరెక్స్ అబ్జర్వేటరీ రెండు సంవత్సరాల పాటు అంతరిక్షంలో తన విధులను నిర్వర్తిస్తూ విశ్వానికి సంబంధించిన సమగ్ర ఖగోళ సమాచారంతో పాటు, బిగ్ బ్యాంగ్‌కు సంబంధించిన ఎన్నో రహస్యాల గుట్టును విప్పనుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 20వ శతాబ్దపు శాస్త్రవేత్తల అన్వేషణలో బయటపడ్డ సంచలన సత్యాలైన గురుత్వాకర్షణ తరంగాలు, బ్లాక్ హోల్స్, విశ్వం విస్తరిస్తూనే వుంది వంటి పలు అంశాలు విశ్వాన్ని అర్థం చేసుకోవడంలో, విశ్వావిర్భావం, పరిణామ క్రమంలో ఎన్నో చిక్కుముడులను సృష్టించాయి. అయినా శాస్త్రవేత్తలు తమ ఆత్మవిశ్వాసంతో, అలుపెరగని బాటసారులుగా విశ్వరహస్యాల అన్వేషణలో శతాబ్దాలుగా సుదూర ప్రయాణం, ప్రయత్నాల పరంపరను కొనసాగిస్తూనే వున్నారు. చంద్రుడు, అంగారక గ్రహాలపై బుడిబుడి అడుగుల ప్రయాణంలో కొంత పురోగతి సాధించారు. ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నట్లు 'ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావొచ్చు..! కానీ నీ ప్రయత్నం ముందు చాలా చిన్నదే..!' నూతన వెలుగు రాకకై చీకటి దారిలో మనిషి వేసే ప్రతి అడుగు భవిష్యత్తు తరాలకు ఓ ముందడుగే..! శాస్త్రీయ దృక్పథంతో త్వరలోనే అంతరిక్ష పరిశోధనల్లో మనమంతా ఎన్నో విప్లవాత్మక ఫలితాలను సాధించాలని ఆశిద్దాం.

# నినాదంపై నిషేధామా?

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమం సాగుతున్న కాలంలో ఉస్మానియా యూని వర్శిటీ విద్యార్థులు ధర్నాలు చేయకుండా, ఉద్యమాలు జరపకుండా, నినాదాలు ఇవ్వకుండా రాష్ట్రం వచ్చేదా? అలా విద్యా ర్థులు ప్రముఖ పాత్ర నిర్వహించి సాధించు కున్న రాష్ట్రంలో అదే యూనివర్శిటీలో విద్యార్థులను నినాదాలు ఇవ్వకూడదు, ఉద్యమాలు బంద్, ధర్నాలు నిషేధం అని చెప్పి యూనివర్శిటీ అధికార యంత్రాంగం ఇటీవల ఒక ఫత్వా జారీ చేసింది. హోలీ ముందు రోజు జారీ చేసిన ఈ ఫత్వాను పండగ సెలవు, ఆ తర్వాత శని, ఆదివారా లు పోతే సోమవారంనాటికి అందరూ మర్చిపోతారని అనుకున్నారు యూని వర్శిటీ అధికారులు. కానీ అలా జరగలేదు. విద్యార్థులకు ఉండే సమస్యలు సామాజికమైనవే కాకుండా యూనివర్శిటీ లోపల విద్యాసం బంధిత సమస్యలు, పరిపాలనపర మైన సమస్యలు కూడా ఉంటాయి. వాటిని పరిష్కరించుకునే క్రమంలో ఆందోళన తప్ప మరో మార్గం ఉండదు. అలాంటిది వాళ్ళ కంట పడకుండా ఎక్కడో ఖాళీ స్థలాల్లో మీరు ఉద్యమాలు చేసుకోండని యూనివర్శిటీ యాజమాన్యం చెప్పడం హాస్యాస్పదం. మెల్లిగా చెప్పినప్పుడు వినపడకపోతే గట్టిగా అరిచి చెప్పడమే నినాదం. స్వాతంత్ర్యోద్య మ కాలంలో గట్టిగా అరిచి చెప్పినా వినప డటం లేదు కాబట్టి చెవిటి వాళ్లకు ఈ భాషలో చెప్తే అర్థమవుతుందని భగత్ సింగ్ బ్రిటిష్ సెంట్రల్ అసెంబ్లీలో బాంబు విసిరాడు. దాన్ని మనం నేరం అనం కదా. ఉస్మానియా యూనివర్శిటీలో నినాదాలు ఇవ్వడం నేరం ఎలా అవుతుంది, దాన్ని ఎలా నిషేధిస్తారు?

తెలంగాణ శాసనసభలో శుక్రవారంనాడు వార్షిక బడ్జెట్ మీద జరుగుతున్న చర్చ సందర్భంగా దేవరకొండ కాంగ్రెస్ శాసనసభ్యుడు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల బలిదానాలు చూసే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని అన్నారు. అవును, తొలి దశ అయినా మలి దశ అయినా తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర, అందులో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల పాత్ర అనిర్వచనీయమైనది. వాళ్ల బలిదానాల కారణంగానే తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన పోరాటానికి అంత పెద్దయెత్తున ఆదరణ లభించింది. దేశాన్ని ఆకర్షించింది. చివరికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రాన్ని ఏర్పాటుచేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం సాగుతున్న కాలంలో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు ధర్నాలు చేయకుండా, ఉద్యమాలు జరపకుండా, నినాదాలు ఇవ్వకుండా రాష్ట్రం వచ్చేదా? అలా విద్యార్థులు ప్రముఖ పాత్ర నిర్వహించి సాధించుకున్న రాష్ట్రంలో అదే యూనివర్శిటీలో విద్యార్థులను నినాదాలు ఇవ్వకూడదు, ఉద్యమాలు బంద్, ధర్నాలు నిషేధం అని చెప్పి యూనివర్శిటీ అధికార యంత్రాంగం ఇటీవల ఒక ఫత్వా జారీ చేసింది.

హోలీ ముందు రోజు జారీ చేసిన ఈ ఫత్వాను పండగ సెలవు, ఆ తర్వాత శని, ఆదివారాలు పోతే సోమవారంనాటికి అందరూ మర్చిపోతారని అనుకున్నారు యూనివర్శిటీ అధికారులు. కానీ అలా జరగలేదు. యూనివర్శిటీ ప్రస్తుత విద్యార్థులు, గతంలో అక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు కూడా దీనికి వ్యతిరేకంగా తీవ్రంగా స్పందించారు. దాంతో ఉస్మానియా యూనివర్శిటీ పాలకవర్గం ఒక రిజాయిండర్ జారీ చేసింది. రిజాయిండర్ అంటే అర్థం ఏమిటో ఉస్మానియా యూనివర్శిటీ అధికారవర్గం చెప్పాలి. మామూలుగా వార్తాపత్రికల పరిభాషలో అయితే ఒక వార్త ప్రచురించినప్పుడు అందులో అసత్యాలు, అర్ధసత్యాలు, అభూత కల్పనలు ఉన్నట్టయితే అందువల్ల ఇబ్బందిపడిన వర్గాలు రాజకీయ నాయకులు కావచ్చు, ఇతరులు కావచ్చు, వారు జారీ చేసే వివరణను రిజాయిండర్ అంటారు. మరి ఉస్మానియా యూనివర్శిటీ అధికారం యంత్రాంగం తానే జారీ చేసిన సర్క్యులర్‌కు తానే రిజాయిండర్ జారీ చేయడం ఏమిటి? ఇది ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గారికి, రిజిస్ట్రార్ గారికి తెలియాలి. సరే, ఇటువంటి సరదా పొరపాట్లను పక్కన పెడితే సదరు రిజాయిండర్‌లో 'అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ కార్యకలాపాలు సాగేచోట కాకుండా ఖాళీ స్థలాల్లో చేసుకోవచ్చు అన్నాం కానీ, అసలే చేయవద్దని అనలేదు' అనే బలహీనమైన వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేసింది. ఏ తెలంగాణ విద్యార్థుల మీద, ముఖ్యంగా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల మీద ఆధారపడి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయి రాష్ట్రాన్ని సాధించారో ఆ నాయకుడు చంద్రశేఖరరావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తొలి రోజుల్లోనే నగరం నడిమధ్యలో ఇందిరా పార్క్ దగ్గర ఉన్న ధర్నా చౌక్‌ను ఎత్తేసి శంషాబాద్ దగ్గర ఒక స్థలం కేటాయించి అక్కడ నిరసన తెలుపుకోండి అన్న విషయం గుర్తొస్తుంది ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు తీరు చూస్తే. విద్యా విషయమైన వ్యవహారాలు సాగేచోట, పరిపాలన వ్యవహారాలు సాగేచోట నిరసనలు తెలుపకుండా, ఖాళీజాగాల్లో నిరసన తెలుపండి అనడం సమంజసమేనా?

విద్యార్థులకు ఉండే సమస్యలు సామాజికమైనవే కాకుండా యూనివర్శిటీ లోపల విద్యాసంబంధిత సమస్యలు, పరిపాలనపరమైన సమస్యలు కూడా ఉంటాయి. వాటిని పరిష్కరించుకునే క్రమంలో ఆందోళన తప్ప మరో మార్గం ఉండదు. అలాంటిది వాళ్ళ కంటపడకుండా ఎక్కడో ఖాళీ స్థలాల్లో మీరు ఉద్యమాలు చేసుకోండని యూనివర్శిటీ యాజమాన్యం చెప్పడం హాస్యాస్పదం. ధర్నా చౌక్‌ను ఊరవతలకి తరలించిన చంద్రశేఖరరావు కూడా ఒకప్పుడు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థే. అక్కడ విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నవాడే. అంతెందుకు, తెలంగాణ తెచ్చుకున్న మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించినప్పుడు ఆయన చేసిందేమిటి? ఇక్కడ ఒక విషయం గుర్తొస్తోంది.

కొన్ని మాసాల క్రితం ఇదే ఉస్మానియా యూనివర్శిటీ పూర్వ విద్యార్థి, భారతీయ జనతా పార్టీ జాతీయ రాజకీయాల్లో రాణించి గవర్నర్ గా పదవీ విరమణ చేసిన సిహెచ్ విద్యాసాగర్ రావు ఆత్మకథను ఆవిష్కరించిన సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'రాజకీయాల్లోకి వచ్చేవాళ్ళకి విద్యార్థి దశనుంచే వాటి గురించి అవగాహన ఉండడం, వాటిలో పాల్గొనడం అవసరం. లేకపోతే పార్టీలు ఫిరాయించే, రాజకీయాల్ని వ్యాపారాలకు వాడుకునే వాళ్ళు వచ్చి రాజకీయాలు కలుషితం అయిపోతాయ'ని చెప్పారు. తానే నియమించిన ప్రస్తుత ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను ముఖ్యమంత్రి మళ్లీ పిలిచి విద్యాసాగర్ రావు గారి పుస్తకావిష్కరణ సభలో తాను మాట్లాడిన మాటలు ఆయనకు చెప్పి ఆ సర్క్యులర్ విరమింపజేసి విద్యార్థులను శాంతింప చేస్తే బాగుంటుంది.

శనివారంనాడు ఇదే అంశం మీద ఉస్మానియా యూనివర్శిటీ పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఒక రౌండ్ టేబ్ సమావేశంలో నిర్వాహకుల్లో ఒకరు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మొదలుకొని రిజిస్ట్రార్ వరకు అందరూ దళితుల్లోని ఒక వర్గం నుండి వచ్చినవారు కాబట్టి వారిని ఇబ్బంది పెట్టడానికి ఇంకొక దళితవర్గాన్ని ఒక రాజకీయపక్షం రెచ్చగొడుతున్నట్లు యూనివర్శిటీ యాజమాన్యం భావిస్తోందని చెప్పారు. ఉన్నత విద్యావంతులు కావడానికి మతం, కులం, వర్గం అడ్డురావు. అవకాశాలు ఉండాలి. ఒక దళితుడు ఉస్మానియా యూనివర్శిటీ ఉపకులపతి కావడం అందరూ హర్షించాల్సిన విషయం. ఆ పదవి ఆయన విద్యార్హతల కారణంగా వచ్చింది. ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వర్గంలోని ఎవరైనా ప్రభుత్వ రాజకీయ వ్యతిరేకవర్గాల చేతుల్లో పావులుగా మారి ఇటువంటి ఆందోళన చేయిస్తున్నారనే అభిప్రాయం బహుశా వైస్ ఛాన్సలర్ లోనో, యాజమాన్యంలోనో ఉండవచ్చు. అటువంటిది ఏం జరిగినా సరే అందరూ ఖండించాల్సిందే. అయితే దానికంటే ముందు యూనివర్శిటీ జారీచేసిన ఈ అసంబద్ధ సర్క్యులర్‌ని వెనక్కి తీసుకోవాలి. విద్యార్థులు ఆందోళనలు చేయవద్దు, వాళ్లకు రాజకీయాలు అక్కరలేదు, వాళ్ళు క్లాస్ రూముల్లో మాత్రమే ఉండాలి, చదువుకుని అమెరికా వంటి దేశాలకు వెళ్లి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లయి బాగా డబ్బు సంపాదించి సంపన్నులు కావాలి, సంపద సృష్టించాలి అనే వర్గం ఒకటి రాజకీయాల్లో కొంతకాలంగా బయలుదేరింది. 1980వ దశకంలో ఎన్టీ రామారావు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు రద్దు చేసారు. ఆ తర్వాత 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అసలు రాజకీయ పార్టీలకు విద్యార్థి విభాగాలు ఎందుకని చెప్పి, తన పార్టీలోని విద్యార్థి విభాగాన్ని రద్దు చేసుకున్నారు. అలాగే కార్మిక విభాగాన్ని కూడా రద్దు చేశారు. కొద్దిరోజుల్లోనే తత్వం బోధపడి చెంపలు వేసుకుని వాటిని పునరుద్ధరించారు. చరిత్ర చదువుకోవడం అవసరం లేదన్న చంద్రబాబు విద్యార్థి ఉద్యమాల చరిత్ర, కార్మిక ఉద్యమాల చరిత్ర ఒకసారి చదివితే అప్పట్లో ఆ పొరపాటు చేసి ఉండరు.

ఆ తర్వాత చెంపలు వేసుకుని ఉండరు. ఈ దేశంలో హేమాహేమీలైన రాజకీయ నాయకులంతా విద్యార్థుల ఉద్యమాల్లోంచి వచ్చినవాళ్లే. తలుపులు, కిటికీలు మూసుకుని, తరగతి గదిలో కూర్చుని చదువుకొని అందరూ సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయి ఉంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం కూడా వచ్చి ఉండేది కాదు. స్వతంత్ర భారతానికి తొలి ప్రధానమంత్రి అయిన జవహర్లాల్ నెహ్రూ కూడా విద్యార్థి ఉద్యమాలతో మమేకమై, వాటి సహకారంతో స్వతంత్ర పోరాటం నడిపినవాడు. ఈ దేశానికి తొలి తెలుగు ప్రధానమంత్రి పివి నరసింహారావు, గొప్ప రాజకీయ పండితుడైన మన తెలుగువాడు సూదిని జైపాల్ రెడ్డి.. ఇలా లెక్కలు చెప్పుకుంటూపోతే అనేకమంది విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని యూనివర్శిటీల నుండి వచ్చి రాజకీయ నాయకులైనవాళ్ళే. వారిలో ప్రధానంగా చెప్పుకోవాల్సిన వాళ్ళు.. రాజకీయ మేధావి, సిపిఎం కేంద్ర కార్యదర్శిగా పనిచేసిన సీతారాం ఏచూరి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రిగా పనిచేసిన అరుణ్ జైట్లీ, లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ, సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో విద్యార్థిగా పాల్గొన్న ప్రస్తుత బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, రాజస్థాన్ కాంగ్రెస్ నాయకుడు అశోక్ గెహ్లోట్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దగ్గర నుండి నిన్న మొన్నటి కన్హయాలాల్. అంతెందుకు, అస్సాంలో ఆల్ అస్సాం స్టూడెంట్ యూనియన్ (ఆసు) నాయకుడిగా విద్యార్థి ఉద్యమాన్ని నడిపి, ఎన్నికల్లో పోటీచేసి గెలిచి అతి చిన్నవయసులో యూనివర్శిటీ నుంచి నేరుగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడానికి వెళ్ళిన వాడు ప్రఫుల్లకుమార్ మహంత.

ఉస్మానియా యూనివర్శిటీ యాజమాన్యం జారీ చేసిన ఈ వివాదాస్పదమైన లేదా హాస్యాస్పదమైన సర్క్యులర్లో అన్నిటికంటే ఎక్కువగా నవ్వించే విషయం ఒకటి.. నినాదాల మీద నిషేధం. నేరారోపణల మీద అరెస్టయి, కేసులు ఎదుర్కొంటూ జైళ్లలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నవాళ్లు చేతులకు సంకెళ్లతో కోర్టులకు వచ్చినప్పుడు కోర్టు ఆవరణలో నినాదాలు చేసిన సందర్భాలు అనేకం చూసాం. అంతకంటే పెద్ద నిర్బంధాన్ని ఉస్మానియా యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థుల మీద విధించదల్చుకున్నదా? మెల్లిగా చెప్పినప్పుడు వినపడకపోతే గట్టిగా అరిచి చెప్పడమే నినాదం.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో గట్టిగా అరిచి చెప్పినా వినపడటం లేదు కాబట్టి చెవిటి వాళ్లకు ఈ భాషలో చెప్తే అర్థమవుతుందని భగత్ సింగ్ బ్రిటిష్ సెంట్రల్ అసెంబ్లీలో బాంబు విసిరాడు. దాన్ని మనం నేరం అనం కదా. ఉస్మానియా యూనివర్శిటీలో నినాదాలు ఇవ్వడం నేరం ఎలా అవుతుంది, దాన్ని ఎలా నిషేధిస్తారు? ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమైన నిరసనను నిర్బంధించే ఉస్మానియా యూనివర్శిటీ యాజమాన్యం ఈ చర్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జోక్యం చేసుకొని వెంటనే విరమింప చేస్తారని ఆశిద్దాం. ప్రతిపక్షంలో ఉండగా ఆయన కూడా ఇటువంటి అనుభవాలు అనేకం చూసి ఉన్నారు కదా.

# తప్పుడు సమాచారంతో ముప్పు

%ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనం అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం. ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఎఐ డీప్‌ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్‌తో ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు. ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. చెడుకు వాడుకుంటే ఆ ఫలితాలన్నే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు, సమాజ ప్రగతి, సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో మానసిక దృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత. కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో నిజం చెప్పులేసుకోక ముందే- ఫేక్ న్యూస్ ప్రపంచాన్నే చుట్టేస్తుంది. అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చెలాయిస్తుంది. భారత్‌లో అసత్య ప్రచారం డీప్ ఫేక్ వీడియోల (ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమమేధతో వ్యాప్తిచేయడం) సమస్య తీవ్రమవుతోంది. ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెడితే అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారంటూ! రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతిపాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో, ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్ని కించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలికచేసి చూపడం, మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి. వ్యక్తుల సమూహమే సమాజం. వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరు సమాజం ప్రగతి వైపు ప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనం అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం. ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఎఐ డీప్‌ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్‌తో ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు.

సమాజాన్ని వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి. అసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్‌బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళుతోంది. వార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్నవి నియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21% మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు. తప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది. వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు పంపుతున్నారు స్పష్టంగా వెల్లడికాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్‌దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా లో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను, ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు, మాన్యులు, సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లిపోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే.. టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం. టెక్నాలజీని మంచికోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు. ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమష్టి కృషి ఎంతో అవసరం. సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి, ప్రజలు కూడా సమష్టి బాధ్యతతో వ్యవహరించాలి. అసత్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి. సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.

సత్యమేవ జయతే



# పతనావస్థలో ప్రజాస్వేచ్ఛ



తన ఇస్లాం వ్యతిరేకతను తెలపడానికి ఇరాకీ వలసజీవి సల్వాన్ మోమికాను భావప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూ స్వీడెన్ పోలీసులు 2023లో అనుమతించారు. అతను స్వీడెన్ సెంట్రల్ మసీదు బయట ఖురాన్‌ను కాల్చాడు. 29 జనవరి, 2025న మోమికాను రాజధాని స్టాక్‌హోంలో చంపారు. ఈ హత్యలో విదేశీ ప్రభావం ఉండచ్చని ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ అన్నారు. ఉప ప్రధాని ఎబ్బా బుష్ ఈ హత్యను ఖండించారు. ఇది మా పారదర్శక ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు. నిందితులను అరెస్టుచేశారు. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో స్వీడెన్ రాయబారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. స్వీడెన్ రాయబారిని నగరం నుంచి బహిష్కరించారు. ఇది 1988లో 'సైతాను శ్లోకాలు' నవల రాసినందుకు కక్షతో సల్మాన్ రష్దీ పై 2022లో ఇరాన్ హత్యా ప్రయత్నం లాంటిది.స్వేచ్ఛావాద స్వీడెన్ సమాజంలో భావప్రకటన స్వేచ్ఛలో భాగమైనా మతద్వేషం అపాయమని, దాన్ని హింసతో అరికట్టాలని భావించారు. ఖురాన్ దహన నేరానికి స్వీడెన్ రాజ్యం శిక్షించే ముందు మోమికాను చంపారు. ఫిబ్రవరి 4 న మరో నిందితుడు సల్వాన్ నాజెమ్‌కు అప్పీల్ అవకాశంతో శిక్ష, 4 వేల క్రోనార్ల జరిమానా విధించారు. నిందితులు మతవిమర్శ పరిధి దాటారని కోర్టు వ్యాఖ్యానించింది. స్వీడెన్ 20 వ శతాబ్దంలో మతనింద వ్యతిరేక చట్టాలను వదిలేసింది. కొన్నేళ్ళుగా స్కాండినేవియన్ దేశాల్లో మతోన్మాదం పెరిగింది. ప్రభుత్వాలు భావప్రకటన స్వేచ్ఛను నియంత్రించాయి. గతేడాది డెన్మార్క్ మతనింద నిరోధ చట్టాలను పునరుద్ధరించింది. స్వీడెన్ మతవిద్వేష చట్టాలను అమలుచేస్తోంది. మత తాత్వికత, మత గ్రంథా లు, మత విమర్శలను అడ్డుకుంటోంది. ప్రపంచ మతవిద్వేష నియంత్రణ చట్టాలతో పోల్చితే స్వీడెన్ శిక్షలు తక్కువ. ఇరాన్ లాంటి దేశాల్లో మత విమర్శకు మరణదండనే. ఇంగ్లండ్ నిఘాను పెంచింది. 1984 లో పెద్దన్న మిమ్ము గమనిస్తున్నాడని టివిలలో ప్రజలను హెచ్చరించింది. అంతర్జాల ఆగడాలపై తీవ్ర చర్యలతో 2024లో సామాజిక మాధ్యమాలను కట్టడి చేసింది. యుకె పౌరుడు మార్టిన్ ఫ్రాస్ట్ కూతురును పాలస్తీనాపై యుద్ధంలో ఇజ్రాయెల్ చంపింది.మోమికా హత్యకు నిరసనగా ఫ్రాస్ట్ ఖురాన్‌ను కాల్చాడు. అతనిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. మతవిద్వేష నియంత్రణ చట్టాలను ఇంగ్లండ్ 2008లో రద్దు చేసింది. ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం. దానిపై నీ ఇష్టా ప్రవర్తన వారికి తీవ్ర బాధను కలిగిస్తుంది. మనది సహనశీల దేశం. అయినా ఖురాన్ దహనాన్ని సహించదు అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. నాజీలు ఆర్యేతర మత సాహిత్య, చరిత్ర పుస్తకాలను కాల్చిన పక్షపాత ధోరణి ఖురాన్ ప్రతుల దద్ధంలో కనిపిస్తుంది. నాజీలు కాల్చిన పుస్తకాలు, భవనాలు, తీసిన ప్రాణాలు యూదులవి. ఇస్లాం- ద్వేషంతో ఇస్లామేతరులు కాలుస్తున్న పుస్తకాలు వారివే. కూలుస్తున్న మసీదులు, చర్చిలు, కట్టడాలు దేశచారిత్రక సంపద. బైబిల్, గాంధీ, అంబేద్కర్ విగ్రహాల అపవిత్రం, సంఘ్ జాతీయ పతాకాన్ని అవమానించడం ఉన్మాదాలే. ఏ ప్రేరణతో చేసినా ఆక్షేపణలే. ఉదారవాద సమాజాలు అపచారాలను నేరమయం చెయ్యవు. ప్రతి ప్రత్యామ్నాయ చర్యా సంఘ్ మనోభావాలను 'నొప్పించినట్లు' ఇతరుల ప్రతి చర్యా కొందరి అవమానం. మత భక్తులకు సమాజ చర్యలు తమ నమ్మకాల, గ్రంథాల, మతచిహ్నాల భంగాలు. మతచర్యలు నాస్తికులకు అస్తవ్యస్తమే. ఒక జాతీయతకు మరొక జాతీయత నియమప్రవర్తనలు అగౌరవాలు. స్త్రీ పురుషులకు పరస్పర అసభ్యకర సంభాషణలు అభ్యంతరాలు. పురుషాధిపత్య హాస్యాలు స్త్రీల అవమానాలు.ఇవన్నీ సమాజంలో ఉదార రహిత, అసహన భాగాలు. విస్తృతంగా అనువర్తించే విద్వేష నియంత్రణ చట్టాలు హాస్యం, కళాత్మకత, సృజనాత్మకత, చర్చలేని ఆధిపత్యానికి దారితీస్తాయి. ద్వేషపూరిత, అవమాన ఉపన్యాసాల నియంత్రణ చట్టాలను కొందరి భావాలను నిరోధించడానికే ఉపయోగిస్తారు. ఐరోపా దేశాల్లోనూ ఇప్పుడు ముస్లిం వ్యతిరేక కార్యక్రమాలు పెరిగాయి. ఆ ప్రభుత్వాల ముస్లిం వ్యతిరేక మద్దతును పారదర్శక, ప్రజాస్వామ్య సమాజాలు సమర్థించవు. విద్వేష నియంత్రణ చట్టాలను మైనారిటీల, అణగదొక్కబడిన వర్గాల నోర్లు మూయించడానికి వాడిన ఉదంతాలు చరిత్రలో ఉన్నాయి.

# బాలలు - పెరుగుతున్న నేరాలు



ఈ నెల 19న మహారాష్ట్ర లోని పూణేలో ఓ మైనర్ అబ్బాయి మద్యం మత్తులో తన ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యంత ఖరీదైన విదేశీ కారుతో ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమై ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నాడు. తప్పు చేసిన ఆ మైనర్ అబ్బాయిని చట్టం నుండి తప్పించడానికి ఆ ధనిక తండ్రి (రియల్ ఎస్టేట్ వ్యాపారి) తనకున్న రాజకీయ బలంతో పోలీసులను, వైద్యులను, న్యాయస్థానాన్ని ప్రభావితం చేశాడు. ప్రజలు ఉద్యమించడంతో ఇద్దరు పోలీసు అధికారులు, ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు వైద్య సిబ్బంది, మైనర్‌లకు మద్యం అమ్మినందుకు వైన్ షాపు యజమాని అరెస్టయి జైల్లో వున్నారు. నేరస్థునికి త్వరపడి బెయిల్ ఇచ్చిన కోర్టు బెయిల్‌ను రద్దు చేసుకోవలసి వచ్చింది. ఇలాంటి సంఘటన ఒక్క పూణేకు మాత్రమే పరిమితమైంది కాదు. ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మహా నగరాలతో మొదలు కొని పట్టణ తరహా మేజర్ పంచాయితీల వరకు విస్తరిస్తున్నాయి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన మైనర్ పిల్లలు చేస్తున్నది కేవలం రోడ్డు ప్రమాదాలే కాదు. హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దొంగతనాలు, అనేక రూపాల్లో నేర చర్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇటీవల మన రాష్ట్రంలో ఇంటర్ చదువుతున్న అబ్బాయి తాను ప్రేమించిన అమ్మాయి తనను ప్రేమించలేదని గొంతు కోసిన సంఘటన సంచలనం కలిగించింది. కార్పొరేట్ జూనియర్ కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లలో గంజాయి, మద్యం బాటిల్స్ లాంటివి బయటపడ్డాయి. అతి వేగంగా వాహనాలు నడపడం, ఎవరినీ ఖాతరు చేయకపోవడం లాంటి అనేక వికృత పోకడలు మైనర్ పిల్లల్లో పెరుగుతున్నాయి. అందరూ ఇలా వున్నారని కాదు. కొందరైనా ఎందుకు ఇలా వుండాలి? మంచి భవిష్యత్ ఉన్న పిల్లలు చిన్న వయసులోనే నేరస్థులుగా ఎందుకు మారాలి? వీటికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు, వ్యవస్థలు సరైన పరిష్కారాలు చేపట్టకపోతే బాలనేరాలను అరికట్టలేము.

దేశంలో మైనర్ పిల్లల్లో 40 లక్షల మంది గంజాయి, నల్లమందు, 30 లక్షల మంది మద్యం, మరో 72 లక్షల మంది వివిధ రకాల మత్తు పదార్థాలు, స్థానిక మద్యం తీసుకుంటున్నట్లు గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు నివేదించింది. ఈ లెక్కలు రిజిష్టర్ అయిన పోలీసు కేసుల ఆధారంగా నమోదైనవి. వాస్తవానికి ఈ సంఖ్య కోట్లలో వుండే అవకాశం వుంది. అత్యంత ప్రమాదకరమైన కొకైన్ లాంటి మత్తు మందులు కాలేజీలు, పాఠశాలల స్థాయిలో బయటపడుతున్న సంఘటనలు చూస్తున్నాము. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. మత్తుమందుకు అలవాటు పడిన వారు ఎంతటి పాశవిక నేరాలకైనా తెగబడుతున్నారు. ఈ మత్తు పదార్థాలకు అలవాటుపడిన బాలలు చేస్తున్న నేరాలు 2001 నుండి 2021 నాటికి 74 శాతం పెరిగినట్లు జాతీయ నేర పరిశోధన (ఎన్‌సిఆర్‌బి) ప్రకటించింది. ఇంత పెద్ద స్థాయిలో నేరాల సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకరం. మైనర్‌లు చేసిన నేరాలు కొన్ని దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. 2012 డిసెంబర్ 16న ఢిల్లీలో బస్సులో అమ్మాయిపై జరిగిన ఘోర అత్యాచార నేరస్థుల్లో ఇద్దరు మైనర్‌లు. 2019 నవంబర్‌లో హైద్రాబాద్‌లో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యలో ఒకరు మైనర్. ఈ సంఘటనలపై దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబికింది. కఠిన శిక్షలు వేసేందుకు చట్టాల్లో కొన్ని మార్పులు చేశారు. కానీ ఇలాంటి సంఘటనలు తగ్గకపోగా పెరుగుతూనే వున్నాయి. 2017-2019 మధ్య కాలంలో నేరాల్లో పాల్గొన్న బాల నేరస్థుల కేసుల సంఖ్యను ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. తమిళనాడులో ఆ మూడేళ్లలో వరుసగా 2,376, 2,304, 2,686 కేసులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లో 6,491, 5,880, 5,522. మహారాష్ట్రలో 6,026, 5,232, 5,189. కేసులు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ తరహా నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేరాలకు పాల్పడిన పిల్లల్లో అత్యధిక మంది మత్తు పదార్థాలకు, జల్సాలకు అలవాటు పడినవారే.

ప్రపంచీకరణ విధానాల పేరుతో విదేశీ సంస్కృతిని దేశంలోకి దిగుమతి చేసుకున్నాము. అలవాట్లు, ఆలోచనల్లోను, కుటుంబ జీవితంలోను గణనీయమైన మార్పులు వచ్చాయి. వీటి ప్రభావం బాలల మీద ఎక్కువగా వుంటుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వున్నప్పుడు పిల్లలకు చిన్నప్పటి నుండే కొన్ని పద్ధతులు కథలు, అనుభవాల రూపంలో పెద్దలు చెప్పేవారు. టి.వి, సెల్ వచ్చిన తర్వాత చెప్పేవారు లేరు, చెప్పిన వినేవారు లేరు. వ్యాపార ధోరణి పెరిగే కొద్దీ దురలవాట్లు కూడా ఫ్యాషన్‌గా మారిపోయాయి. మైనర్ పిల్లలు గంటల కొద్దీ టీ కేఫ్‌లో కూర్చోవడం, ప్రతి చిన్న సందర్భానికి మందు పార్టీలు, పబ్‌లకు, టూర్‌లకు వెళ్లడం పెరిగింది. ఇలాంటి వాటికి అవసరమైన డబ్బుల కోసం అనేక పద్ధతులకు తెగబడుతున్నారు. మైనర్ పిల్లల్లో పెరుగుతున్న వ్యసనాలు, దానివల్ల సమాజానికి కలిగే దుష్ఫలితాలు, నేరాల నుండి తమ పిల్లలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు చేస్తున్న వికృత సమర్థనలు, డబ్బుకు, రాజకీయ పలుకుబడికి లొంగుతూ వీటిని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న పోలీసు, న్యాయ వ్యవస్థల్లో కొందరైనా తోడు కావడం పూణే సంఘటనలోనే కాదు అనేక సందర్భాల్లో చూస్తున్నాము.యుక్తవయసు రాకనే నేరాలకు పాల్పడే పిల్లలను జువైనల్ అంటారు. దీని అర్థం పెద్దలు చేసే విధంగానే వీరి నేరాలు వుంటాయి గానీ వయసులోనే మైనర్‌లు. చట్టబద్ధంగా బాల నేరస్థుడుగా ప్రకటించడానికి కనీస వయసు 14, గరిష్ట వయసు 18 సంవత్సరాలు వుండాలి. బాల నేరస్థుల్లో ఎక్కువ మంది 16-18 సంవత్సరాల మధ్య వయసు వున్నవారే. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారి ఆలోచనల్లో క్రమంగా తీవ్రమైన మార్పులు రావడం, వారి జీవనశైలి ఆకస్మికంగా మార్పులకు గురికావడం, సిగరెట్లతో మొదలైన వీరి దురలవాట్లు మత్తుపానీయాలు, గంజాయి, నల్లమందు, కొకైన్ లాంటి వాటికి బానిసలుగా మారడం, విచ్చలవిడిగా అశ్లీల చిత్రాలు, వీడియోలు చూడడం అనే సాధారణ లక్షణాలు వీరందరిలో వున్నట్లు వివిధ అధ్యయనాలు తెలుపుతున్నాయి. కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఈ అవసరాలను తీర్చుకోవడానికి ఎంతటి నేరానికైన పాల్పడే మనస్తత్వం పెరగడం పిల్లల ఆలోచనలు, జీవిత విధానంలో వస్తున్న మార్పులు, అందుబాటులో వున్న మద్యం, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ లాంటి సాంకేతిక సదుపాయాలు, అశ్లీల వీడియోలు, చిత్రాలు, స్నేహితుల ప్రభావాలు ప్రధానంగా వుంటున్నాయి.

బాలలు నేరస్థులుగా మారడంలో కుటుంబ పరిస్థితులు ప్రధాన కారణంగా వుంటున్నాయి. పేద కుటుంబాల్లో చదువు లేకపోవడం, ఆర్థిక పరిస్థితులే ఈ నేరాలకు కారణాలుగా ఇన్నాళ్లూ భావిస్తూ వచ్చారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన కొన్ని కేసులలో ఎగువ మధ్యతరగతి, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చదువుకున్న పిల్లలు వుంటున్నారు. తల్లిదండ్రులు తమ వృత్తిపరమైన ఒత్తిళ్ళ వల్ల పిల్లలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నారు. వున్న సమయంలో టి.వి, సెల్‌లు చూడడానికి ఎక్కువ సమయం ఇవ్వడం, పిల్లల్లో అలవాట్లలో, ఆలోచనల్లో వస్తున్న మార్పులను గమనించకపోవడం, వారు కోరిన వాటిని ఒకరికి తెలియకుండా మరొకరు ఏర్పాటు చేయడం, తమ పిల్లలు ఖరీదైన స్కూటర్లు, కార్లలో తిరగడం తమ హోదాగా భావించే మనస్తత్వం తల్లిదండ్రుల్లో పెరగడం ఈ తరహా నేరాలకు కారణాలుగా వుంటున్నాయి. విలాసవంతమైన జీవితానికి, వ్యసనాలకు అలవాట్లు పడిన వారు అవి తీర్చుకోవడానికి ఇంట్లో అవకాశం లేకపోతే వీధుల్లో తీర్చుకుంటారు. చైన్ స్నాచింగ్‌లు, స్కూటర్‌ల దొంగతనాల కేసుల్లో ఇంటర్, ఇంజనీరింగ్ చదువుతున్న పిల్లలు పట్టుబడడం ఇందులో భాగమే. నేరానికి పాల్పడిన తమ పిల్లలను ఆ అలవాట్ల నుండి మార్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించడానికి బదులు స్నేహితులు, పరిస్థితులు కారణాలుగా చూపి తమ పిల్లలను సమర్థించుకుంటున్న తల్లిదండ్రులు వున్నారు. ఇలాంటి పిల్లలు ఒకటికి మించిన నేరాలకు పాల్పడతున్నట్లు నేటర పరిశోధనలు చెబుతున్నాయి.

బాల నేరాలను అరికట్టడానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబ సభ్యులతో పాటు, పోలీసు వ్యవస్థ ఈ తరహా నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. మేధావులు, ప్రజాతంత్రవాదులు నేరం జరిగినప్పుడు స్పందించడం కాకుండా బాలల వికాసానికి అవసరమైన విజ్ఞాన, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలి. బాలల భవితను కాపాడుకోవడంలోనే సమాజ భవిష్యత్ వుంది.

# యుద్ధ పిపాసి అమెరికా!



డోనాల్డ్ ట్రంప్ చైనా మీద ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని జో బైడెన్ కూడా కొనసాగించాడు. ఉక్రెయిన్ వివాదంతో రష్యా మీద వాణిజ్య ఆంక్షలను అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదనే సాకుతో ఇరాన్‌పై అంతకు ముందు నుంచే ఆంక్షలు ఉన్నాయి. పశ్చిమ దేశాలు చైనా మీద ఒక వైపు ఆధారపడుతూనే మరోవైపు దాన్ని దెబ్బ తీసేందుకు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో తన ఉత్పత్తులకు చైనా కొత్త మార్కెట్లను వెతుకుతోంది. వర్ధమాన, పేద దేశాల మీద ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. డాలరుకు బదులు ప్రత్యామ్నాయ నగదు లావాదేవీలను ముందుకు తెచ్చేందుకు అనేక దేశాలు చూస్తున్నాయి. పరిస్థితులు ఆందోళనకర స్థాయికి చేరినట్లు చెప్పలేము గానీ ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రపంచ దేశాలు అమెరికా, చైనా, అలీన దేశాల కూటములుగా చీలిపోతున్నాయని ఐఎంఎఫ్ అధికారిణి గీతా గోపీనాథ్ చెప్పారు. తగ్గుతున్న తన పట్టు నిలుపుకొనేందుకు అమెరికా చూస్తుండగా, చైనా, రష్యా దాన్ని అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా విజయం సాధిస్తే ఇతర దేశాల మీద కేంద్రీకరిస్తాడంటూ పుతిన్ గురించి పశ్చిమ దేశాలు రెచ్చగొడుతున్నాయి.తాము అందించిన ఆయుధాలతో రష్యా మీద పరిమిత దాడులు చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు అధికారమిచ్చాడు. దీని గురించి ఎలాంటి ఆర్భాటం లేకుండా అమెరికా చూసింది. ఎప్పటి నుంచో జెలెన్‌స్కీ ఈ మేరకు నాటో కూటమి దేశాలకు విన్నవించుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఉక్రెయిన్ భూభాగం మీద మిలిటరీ చర్యకు దిగిన రష్యా మిలిటరీని ఎదుర్కొనేందుకు మాత్రమే నాటో ఆయుధాలను వినియోగిస్తున్నారు. బైడెన్ నిర్ణయానికి ముందు ఫ్రెంచి నేత మక్రాన్, కెనడాతో సహా పన్నెండు దేశాలు కూడా అదే పద్ధతిలో అనుమతులు ఇచ్చినట్లు వార్తలు. దాని ప్రకారం రష్యా భూ భాగాలపై ఉక్రెయిన్ దాడులు చేయటానికి వీలుకలుగుతుంది. నిజంగా అదే జరిగితే ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారి తీస్తుందో చూడాల్సి ఉంది. నాటో ఆయుధాలతో దాడులు జరిపితే ఆ కూటమి దేశాలు ప్రత్యక్షంగా దాడులకు దిగినట్లుగానే పరిగణిస్తామని గతంలోనే రష్యా అధినేత పుతిన్ ప్రకటించాడు. కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో లక్ష్యాలను దెబ్బతీసే క్షిపణులను ఇప్పటికే అందచేయటమే గాక వాటి ప్రయోగానికి అవసరమైన శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇప్పటికే క్రిమియా ప్రాంతంపై ప్రయోగించిన క్షిపణులను మధ్యలోనే అడ్డుకొని రష్యా కూల్చివేసింది. దీర్ఘ శ్రేణి క్షిపణులకు అనుమతి ఇవ్వలేదని అమెరికా చెబుతోంది. డ్రోన్లు, యుద్ధ విమానాలను కూడా ఉక్రెయిన్‌కు సరఫరా చేశారు. ఎఫ్ 16 విమానాలను ప్రయోగించాలంటే అవసరమైన రన్‌వేలు ఉక్రెయిన్లో లేవు. వాటిని నిర్మిస్తే రష్యా చూస్తూ ఊరుకొనే అవకాశాలు లేవు.

పశ్చిమ దేశాల నిర్ణయాలు, కదలికల గురించి రష్యా అప్రమత్తం అవుతోంది. ఒక వేళ నాటో కూటమి దేశాలు గనుక తమపై దాడులకు తెగిస్తే అది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ హెచ్చరికలు జారీ చేశాడు. అలాంటి పరిస్థితే వస్తే ఒక్క రోజులోనే బ్రిటన్, ఫ్రాన్స్ వద్ద ఉన్న అణ్వాయుధాల సామర్థ్యాన్ని దెబ్బతీయగలమని రష్యా మిలిటరీ నిపుణుడు యూరీ బరాన్‌చిక్ చెప్పినట్లు మిర్రర్ పత్రిక రాసింది. అణ్వాయుధాల సామర్థ్యం ఉన్న దేశాల సంఖ్య తొమ్మిది నుంచి ఏడుకు తగ్గుతుంది అని కూడా చెప్పాడు. ముందు జాగ్రత్తగా పెద్ద పట్టణాలలో సంచార అణు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు నాటో దేశాల పత్రికలు రాస్తున్నాయి.

ఇప్పుడు ఉక్రెయిన్‌లో జరుగుతున్న సైనిక చర్యను పశ్చిమ దేశాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. చైనా తటస్థంగా ఉన్నప్పటికీ రష్యాకు అవసరమైన ఆర్థిక మద్దతు ఇస్తున్నది. ఇరాన్, ఉత్తర కొరియా ఆయుధాలు అందచేస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌కు మద్దతుగా నాటో దేశాలు సైనికులను పంపితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ముందుకు వస్తున్నది. గాజాలో జరుగుతున్న మారణకాండపై పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తుండగా, మిగిలిన దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్ చైనాలో అంతర్భాగమని అంగీకరిస్తూనే విలీనానికి తగిన తరుణం ఆసన్నం కాలేదని పశ్చిమ దేశాలు విలీనాన్ని వ్యతిరేకించే శక్తులకు ఆయుధాలు అందచేస్తున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో కొన్ని దేశాలను రెచ్చగొట్టి చైనాతో కవ్వింపుకు పూనుకున్నాయి. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్ సంయుక్తంగా మిలిటరీ విన్యాసాల పేరుతో బల ప్రదర్శన చేశాయి.

గతంలో దేశాలను ఆక్రమించుకొనేందుకు పోరు జరగ్గా ఇప్పుడు అలాంటి అవకాశం లేకపోవటంతో మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు చూస్తున్నారు. దానికి అనుగుణంగానే పెట్టుబడిదారీ దేశాలు ముందుకు తెచ్చిన ప్రపంచీకరణ. అది కూడా వాటికి ఆశించిన మాదిరి లాభాలు తేలేదు. దాన్ని పక్కన పెట్టి రక్షణాత్మక చర్యలకు తెరలేపారు. వాటిలో ఒకటే దిగుమతి పన్నుల వడ్డింపు, దీన్నే వాణిజ్య యుద్ధం అని కూడా అంటున్నారు. దీనికి అనుబంధంగానే సాంకేతిక పరిజ్ఞాన బదిలీని అడ్డు కొనేందుకు సాంకేతిక యుద్ధాన్ని కూడా ప్రారంభించారు. వాణిజ్య ఆంక్షల కారణంగా ఆర్థిక వ్యవస్థలు మరింత దగ్గర కావటానికి బదులు దూరం జరుగుతున్నాయి. కొత్త సమస్యలు, సవాళ్లను ముందుకు తెస్తున్నాయి. ఆంక్షల కారణంగా దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి ఏడు శాతం లేదా 7.4 లక్షల కోట్ల డాలర్ల మేరకు తగ్గుతుందని గతేడాది ఆగస్టులో ఒక అంచనా వెలువడింది. 2019 తరువాత వాణిజ్య ఆంక్షలు మూడింతలు పెరిగి 2022 నాటికే మూడు వేలకు పెరిగినట్లు ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జియేవా పేర్కొన్నారు.ప్రపంచంలో కొన్ని పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ అవి ప్రపంచ యుద్ధానికి దారితీసేవిగా లేవన్నది ఒక అభిప్రాయం. రెండు ప్రపంచ యుద్ధాలూ ప్రపంచ దేశాల ఆక్రమణల కోసం సామ్రాజ్యవాద దేశాల మధ్య వచ్చిన తగాదా కారణంగా జరిగాయి. గతంలో సోవియట్, తూర్పు ఐరోపా దేశాల మాదిరి ఒక సోషలిస్టు కూటమి వంటిది లేకపోయినప్పటికీ ప్రధాన వైరుధ్యం సోషలిజం-పెట్టుబడిదారీ విధానం మధ్యనే ఉంది. సామ్రాజ్యవాద దేశాలు జి7 కూటమి పేరుతో ఒక్కటిగా ఉంటూ ప్రపంచ మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు చూస్తున్నాయి తప్ప దెబ్బలాడుకోవటం లేదు. చైనా, వియత్నాం, క్యూబాలను దెబ్బ తీసేందుకు విడివిడిగా, ఉమ్మడిగా ప్రయత్నిస్తున్నాయి. జి7 దేశాలు రష్యాను కూడా తమతో కలుపుకొని జి8గా మారి జూనియర్ భాగస్వామిగా చేసుకొనేందుకు చూడటంతో రష్యా అంగీకరించలేదు. అందుకే దాన్ని పక్కన పెట్టి కత్తిగట్టాయి. తరువాత ఏం జరుగుతుందో తెలియదుగాని ప్రస్తుతానికి అనివార్య స్థితిలో చైనాకు రష్యా దగ్గరకావాల్సి వచ్చింది. అమెరికాను ఎదుర్కొనేందుకు చైనాకూ రష్యా, ఇరాన్ వంటి దేశాల అవసరం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో కూడా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు నాజీ కూటమిని ఓడించేందుకు సోవియట్‌తో చేతులు కలపాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. పెట్టుబడిదారీ విధానం ముందుకు పోవటానికి, నూతన మార్కెట్ల వేటలో ప్రపంచీకరణను ముందుకు తెచ్చింది. అది కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. దాంతో పెట్టుబడిదారీ దేశాలు గతం మాదిరి రక్షణ చర్యలకు దిగాయి. గడచిన పది సంవత్సరాల్లో అమెరికాలో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ఉత్పాదక రంగంలో పెరుగుదల దాదాపు లేదు. అమెరికా వాణిజ్య లోటును తగ్గించటంలో కూడా ట్రంప్, బైడెన్ విఫలమయ్యారు. రక్షణాత్మక చర్యలు కూడా విఫలమయ్యాయి. సోషలిస్టు దేశాలు యుద్ధాన్ని కోరుకోవటం లేదు. అదిరించి బెదిరించి తమ ఉత్పత్తులను అమ్ముకొనేందుకు చూస్తున్నాయి తప్ప సామ్రాజ్యవాదులు యుద్ధం చేసే స్థితిలో లేరు. ఈ పూర్వరంగంలో కుట్ర సిద్ధాంతాలు చెబుతున్నట్లు ఇప్పటికైతే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చే స్థితి లేదు. అయితే పెట్టుబడిదారీ విధానం సంక్షోభం, వైఫల్యాన్ని అధిగమించేందుకు ఎంతకైనా తెగిస్తుందనే అంశాన్ని సదా గమనంలో ఉంచుకోవాలి.

# ప్రపంచ జనాభా 1000 కోట్లకు చేరుతుందా?

**అమెరికా:** ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ జనాభా 820 కోట్ల నుంచి దాదాపు 1003 కోట్లకు పెరుగుతుందని అంచనా.ప్రపంచ జనాభా దినోత్సవం నాడు విడుదలైన 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్' ప్రకారం, ఈ భూమిపై మనుషుల సంఖ్య '2080ల మధ్యలో గరిష్ట స్థాయికి చేరుకుని, ఆపై క్రమంగా క్షీణించడం ప్రారంభిస్తుంది.'ఇప్పుడు జన్మించే వ్యక్తులు సగటున 73.3 సంవత్సరాలు జీవిస్తారని, 1995 నుంచి సగటు జీవిత కాలం 8.4 సంవత్సరాలు పెరిగిందని ఈ నివేదిక అంచనా వేసింది.అర్ధ శతాబ్దానికి పైగా, ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల జనగణన గణాంకాలు, జనన మరణాల రేట్లు, ఇతర డెమోగ్రఫిక్ సర్వేల సహాయంతో ప్రపంచ జనాభా అంచనాలను రూపొందిస్తున్నాయి. డెమోగ్రఫీ అనేది మానవ జనాభాలో మార్పులను సూచించే గణాంకాల అధ్యయనం."ఈ భూగ్రహం మీద ఉన్న మనుషుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడం సాధ్యం కాదు," అని డెమోగ్రాఫర్ జాకబ్ బిజాక్ బీబీసీతో అన్నారు.సౌతాంప్టన్ విశ్వవిద్యాలయంలో ఆర్థికవేత్త అయిన ప్రొఫెసర్ బిజాక్, "జనాభా సంఖ్యను అంచనా వేసేటప్పుడు మీకు కచ్చితంగా ఒక విషయం అర్థమవుతుంది. అదే ఆ సంఖ్య అనిశ్చితి." అన్నారు."కచ్చితమైన అంచనా వేయడానికి మా దగ్గర మంత్రాలు లేవు" అని వాషింగ్టన్ డీసీలోని పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో పరిశోధనా సంస్థలోని జనాభా అంచనా నిపుణులు డాక్టర్ తోషికో కనెడా అన్నారు.కానీ, జనాభా అంచనాలు, భవిష్యత్తు అంచనాల విషయానికి వస్తే జనాభా శాస్త్రవేత్తలు సంఖ్యలను గాలిలోంచి సృష్టిస్తారని దీని అర్థం కాదు."ఇది మన అనుభవం, జ్ఞానం. మనకు అందుబాటులో ఉన్న ప్రతి చిన్న సమాచారం ఆధారంగా కష్టపడి ఆలోచించడం. ఇది చాలా శ్రమతో కూడిన పని." అని డాక్టర్ కనెడా వివరించారు.జనాభా శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తమ అంచనాలను సరి చేస్తుంటారు. ఉదాహరణకు, ఈ సంవత్సరం ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2100 నాటికి మనుషుల సంఖ్య ఒక దశాబ్దం క్రితం ఊహించిన దానికంటే 6 శాతం తక్కువ ఉంటుంది.ఇలా తరచుగా సరి చేస్తున్నా, భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వాలు, ఇతర విధాన రూపకర్తలకు ఈ జనాభా గణాంకాలు చాలా అవసరం.మరి ఐక్యరాజ్య సమితి తాజా గణాంకాలు మనకు ఏం చెబుతున్నాయి?తాజా ప్రపంచ జనాభా సరళిప్రపంచవ్యాప్తంగా నలుగురిలో ఒకరు, జనాభా ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న దేశంలో నివసిస్తున్నారని 2024 వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ చెబుతోంది.126 దేశాలు, ప్రాంతాలలోని జనాభా మరో మూడు దశాబ్దాల పాటు పెరుగుతుంది. వీటిలో భారతదేశం, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్తాన్, అమెరికా వంటి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు కొన్ని ఉన్నాయి.కోవిడ్-19 మహమ్మారి సమయంలో కొద్దిగా క్షీణించిన తర్వాత, అంతర్జాతీయ ఆయుర్దాయం మళ్లీ పెరుగుతోందని ఈ నివేదిక ఒక ఆసక్తికరమైన అంశాన్ని వెల్లడించింది.ప్రపంచవ్యాప్తంగా, ఇప్పుడు జన్మించిన వ్యక్తులు సగటున 73.3 సంవత్సరాలు జీవిస్తారు. 1995తో పోలిస్తే, ఇది 8.4 సంవత్సరాలు పెరిగింది."మరణాల రేటులో మరింత తగ్గుదలతో, 2054లో ప్రపంచవ్యాప్తంగా సగటు జీవిత కాలం 77.4 సంవత్సరాలకు చేరుకుంటుంది." అని నివేదిక పేర్కొంది.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో జనాభా పెరుగుదల భిన్నంగా ఉంది. అంగోలా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, నైజర్, సోమాలియా వంటి కొన్ని దేశాలలో, రాబోయే 30 సంవత్సరాలలో జననాల సంఖ్య వేగంగా పెరుగుతుంది. వాటి జనాభా రెట్టింపు అవుతుందని అంచనా.ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో, జనాభా పెరుగుదలకు వలసలే అతిపెద్ద కారణమని ఈ నివేదిక వెల్లడించింది.

జర్మనీ, జపాన్, ఇటలీ, రష్యా, థాయ్‌లాండ్ సహా – జనాభా ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న 19 దేశాలలో వలసలు లేకుంటే జనాభా



ఇంతకు మునుపే గరిష్ట స్థాయికి చేరుకునేదని, అయితే అది కొంచెం తక్కువగా ఉండేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.2054 తర్వాత జనాభా గరిష్ట స్థాయికి చేరుకునే అనేక దేశాలలో, వలసలు స్థిరమైన జనాభా పెరుగుదలకు దోహదపడతాయని అంచనా వేస్తున్నారు. వాటిలో ఆస్ట్రేలియా, కెనడా, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

"భూగ్రహం మీద జనాభా పునఃపంపిణీ జరిగే విధానంగా వలసలు పెరుగుతున్నాయి," అని ప్రొఫెసర్ బిజాక్ చెప్పారు. "కానీ చాలా దేశాల వద్ద వలసదారులకు సంబంధించిన సమాచారం ఉండదు లేదా దశాబ్దానికి ఒకసారి జనగణన సమయంలో మాత్రమే, పరిమిత పరిధిలోనే ఈ పని చేస్తున్నారు." అని అన్నారాయన.కొన్ని దేశాలు ఇందుకోసం సర్వేలు లేదా జనాభా రిజిస్టర్‌లను ఉపయోగించుకుంటా యని ప్రొఫెసర్ బిజాక్ వెల్లడించారు. "అయితే ఇవి చాలా తక్కువ – ఎక్కువగా యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లాంటి అభివృద్ధి చెందిన దేశాలు." అన్నారు బిజాక్."కొన్ని దేశాలు మొబైల్ ఫోన్ లొకేటర్ల వంటి ప్రత్యామ్నాయ విధానాలను వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అయితే ఈ ప్రక్రియ అధికారికం కావడానికి ముందు ఇంకా అభివృద్ధి చెందాలి. మనం ఈ డేటాను బాగా అర్థం చేసుకోవాలి." అని ఆయన తెలిపారు.వలసల సరళి, సంతానోత్పత్తి రేట్ల కంటే చాలా వేగంగా మారుతుంది కాబట్టి ఈ వలసలను ట్రాకింగ్ చేయడం చాలా అవసరమని డాక్టర్ కనెడా అన్నారు."ఈ రోజు అత్యల్ప సంతానోత్పత్తి ఉన్న దేశంలోనూ, జనాభా పెరుగుదల రేటు సున్నాకి తగ్గిపోతుందని నేను ఎప్పటికీ ఊహించను. అది అంత వేగంగా మారదు. కానీ ప్రకృతి వైపరీత్యాలు లేదా యుద్ధంలాంటి వాటి వల్ల సంభవించే వలసలతో అది రాత్రికి రాత్రే మారవచ్చు." అన్నారు కనెడా.కానీ అంతర్జాతీయ వలసలను అన్నిటికీ పరిష్కారంగా చూడకూడదని ఐక్యరాజ్య సమితిలో జనాభా సంఖ్యల సమీక్ష విభాగం చీఫ్ క్లేర్ మెనోజీ చెప్పారు."దీర్ఘకాలికంగా అదొక్కటే జనాభా క్షీణతను లేదా ప్రజల జీవిత కాలాన్ని నిర్ణయించలేదు. దీనినే జనాభాలో మార్పులకు సార్వత్రిక, తిరుగులేని 'పరిష్కారం'గా చూడకూడదు." అన్నారు మెనోజీక్రీస్తు పూర్వం 4,000లో మెసొపొటేమియాలోని బాబిలోనియన్ సామ్రాజ్యంలో (ప్రస్తుత ఇరాక్ అని చెప్పవచ్చు) మొట్టమొదటి జనగణనను చేపట్టినట్లు జనాభా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.అప్పటి నుంచి జనగణన సాంకేతికత చాలా అభివృద్ధి చెందింది, కానీ జనాభా శాస్త్రవేత్తల పని సులభతరం అవుతున్నట్లు కనిపించడం లేదు.ప్రభుత్వంపై పెరుగుతున్న అపనమ్మకం, గోప్యత గురించి ఆందోళనలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికావంటి చాలా అభివృద్ధి చెందిన దేశాలు కూడా కచ్చితమైన డేటాను సేకరించే విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయని డాక్టర్ కనెడా చెప్పారు."డేటాపై వెచ్చించే ప్రతి ఒక్క రూపాయి 32 రూపాయల ఫలితాన్ని ఇస్తుంది" అని అన్నారు కనెడా.అభివృద్ధి చెందిన దేశాలలో గణాంకాల సేకరణ సంస్థల బడ్జెట్‌లో కోత పెడుతున్నారని డాక్టర్ కనెడా అన్నారు. ఇక తక్కువ అభివృద్ధి చెందిన, పేద దేశాల విషయానికి వస్తే జనాభా గణాంకాలను సేకరించడానికి అయ్యే ఖర్చులు, ఇతర సమస్యలు పెద్ద సవాలుగా మారాయి. అయినప్పటికీ, "గణాంకాల వ్యవస్థను బలోపేతం చేయడానికి పెట్టే ప్రతి రూపాయి 32 రెట్లు ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది." అని ఐక్యరాజ్య సమితి చెబుతోంది.ప్రపంచంలో అత్యంత దుర్భర స్థితిలో ఉన్న వర్గాల గణాంకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐక్యరాజ్య సమితి సిఫార్సు చేస్తోంది. "ఉదాహరణకు, యుక్తవయస్సులో ఉన్న తల్లులకు (15-19 ఏళ్ల వయస్సు) సంబంధించి సమగ్రమైన గణాంకాలు లేని ప్రాంతాలే కౌమారదశలో ప్రసవాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలని తెలుస్తోంది."ప్రస్తుత 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్' నివేదిక యూఎన్ అధికారిక జనాభా అంచనాలకు సంబంధించిన 28వ ప్రచురణ. 1950 - 2023 మధ్య నిర్వహించిన 1,700 కంటే ఎక్కువ జాతీయ జనగణన ఫలితాలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలు, 2,890 జాతీయ ప్రాతినిధ్య నమూనా సర్వేల ఆధారంగా దీనిని తయారు చేశారు.యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ (%×ఎవీజు%), వియన్నాలోని ఐఐఏఎస్ఏ-విట్‌జెన్‌స్టెయిన్ సెంటర్‌లు ప్రపంచ జనాభా అంచనాలను రూపొందించే మరో రెండు ప్రధాన సంస్థలు.

# ఈ కీటకాలను తింటే ఆరోగ్యానికి మంచిదా? సింగపూర్ ఏమంటోంది?



మిడతలు, గొల్లభామలు, పేడపురుగులు, బొద్దింకలు సహా 16 రకాల కీటకాలను వండుకుని తినొచ్చని, వాటి విక్రయాలు జరుపుకోవచ్చంటూ సింగపూర్ ఫుడ్ ఏజెన్సీ (ఎస్ఎఫ్ఏ) అనుమతులు ఇచ్చింది.ప్రపంచవ్యాప్తంగా ఇప్పటిదాకా 2,100కిపైగా తినడానికి పనికొచ్చే కీటకాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. ఈ కీటకాల్లో చాలా ముఖ్యమైన విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయని చెబుతున్నారు."ప్రొటీన్ వనరుల విషయంలో కీటకాలు విస్మరణకు గురయ్యాయి. పైగా వాతావరణ మార్పులతో పోరాడటానికి ఇదొక మార్గం" అని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 2022 నాటి నివేదిక చెబుతోంది."మనిషి తినదగిన కీటకాలు ఆరోగ్యవంతమైనవి. వాటిల్లో మంచి పోషక పదార్థాలు, ప్రొటీన్లు ఉంటాయి. అంతేకాదు, అవి మనకు అందుబాటులో ఉంటాయి. ఎక్కువగా దొరుకుతాయి కూడా" అని పరిశోధకులు చెబుతున్నారు.ప్రపంచంలో కీటకాల సంఖ్య 10 క్వింటిలియన్ (ఒకటి పక్కన 18 సున్నాలు ఉంచితే వచ్చే సంఖ్య) దాకా ఉంటుందని అంచనా.కీటకాల పెంపకం ద్వారా వెలువడే కర్బన ఉద్గారాలు కూడా చాలా తక్కువ. చెప్పాలంటే.. ప్రపంచవ్యాప్తంగా మానవ కార్యకలాపాల వల్ల వెలువడే మొత్తం కర్బన ఉద్గారాల్లో ఒక్క వ్యవసాయం నుంచే 25% విడుదల అవుతున్నాయి.వ్యవసాయంతో పోలిస్తే, కీటకాల సాగు ద్వారా చాలా తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడతాయి.నత్తల కూర కోసం ఇక్కడికి లక్షల మెక్సికోలోని కొన్ని ప్రాంతాలలో గొల్లభామలతో చేసిన వంటకాలను వడ్డించే సంప్రదాయం ఉంది.థాయ్‌లాండ్, కంబోడియా లాంటి అగ్నేయాసియా దేశాలలో చీమలు, చిమటలు, సాలీళ్ళను లాగించడం సాధారణమే.భారత్‌లోనూ కొన్ని ప్రాంతాల్లో తొలకరి వర్షాలు పడగానే పుట్టల్లోంచి బయటికి వచ్చే ఉసిళ్లను వేయించుకుని తింటారు.ఇప్పుడీ దేశాల జాబితాలో సింగపూర్ కూడా చేరింది. తమ వంటకాల్లో కీటకాలను కూడా చేర్చుకుంది.చాలా రకాల కీటకాలను ఆహార పదార్థాలుగా ఊహించుకోవడానికే కొందరు ఇష్టపడరు. వెంటనే 'యాక్...' అనే ఫీలింగ్ వస్తుంది. అవి మురికిగా ఉంటాయని, రోగాలను వ్యాప్తి చేస్తాయనే భావన ఉంటుంది.కానీ, 2017 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మంది ప్రజలు తమ సంప్రదాయంలో భాగంగా కీటకాలను తింటున్నారని ఒక అంచనా. ఇప్పుడిప్పుడే పాశ్చాత్య దేశాల్లో దీని గురించి చర్చ జరుగుతోంది.నెదర్లాండ్స్, ఆఫ్రికాల్లో కీటకాల పెంపకం ప్రారంభమైంది. కీటకాలే అసలైన సూపర్ ఫుడ్ అని మనుషులు తినగలిగే కీటకాల వ్యాపారి షామి రాడియా అన్నారు."కీటకాలు అసలైన సూపర్ ఫుడ్. వాటిల్లో ప్రొటీన్, మినరల్స్, అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. వాటిని తినడంలో అర్థం ఉంది" అని ఆమె చెప్పారు..మాంసాహారం తినడం కంటే కీటకాలను తినడం పర్యావరణానికి మంచిది. వీటికి జీవ వ్యర్థాలను ఆహారంగా ఇవ్వవచ్చు. జంతువుల పెంపకంతో పోలిస్తే.. కీటకాల పెంపకానికి తక్కువ స్థలం, తక్కువ నీరు అవసరం అవుతుంది.సాధారణంగా జంతువులు బలంగా తయారవ్వడానికి ఎక్కువ దాణా లేదా ఆహారం అవసరం.ాహరణకు ఏదైనా జంతువు కేజీ బరువు పెరగాలంటే దానికి 8 కేజీల దాణా అవసరం. కానీ, కీటకాలు అలా కాదు. వాటి రక్తం వేడిగా కాకుండా చల్లగా ఉండటంతో, సగటున 2 కిలోల ఆహారానికి 1 కిలో 'కీటక ద్రవ్యరాశి' వస్తుంది.ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆసియా దేశాల్లో సుమారు 2,000 రకాల కీటకాలను తింటుంటారు. థాయిలాండ్‌లో అయితే కీటకాల పెంపకం ఓ పరిశ్రమగా అభివృద్ధి చెందుతోంది. 20,000 ఫారాలు ఉన్నాయి. థాయిలాండ్ ఏటా 7,500 టన్నుల కీటకాలను ఉత్పత్తి చేస్తోంది.అయితే ఐరోపా, అమెరికాలలో కీటకాలను తినడానికి చాలా మంది ఇంకా వెనకాడుతున్నారు. అద్భుతమైన రుచి, పర్యావరణ, పోషఖ ప్రయోజనాలు ఉన్నప్పటికీ వాటిపైపు చూడడం లేదు.అయితే యూకేలో కీటకాలు తినాలని భావించే వారు ముందుగా కీచురాళ్లు, మీల్ వార్మ్‌లతో మొదలు పెట్టాల్సి ఉంటుందని యూకేలోని ఆక్స్‌ఫర్డ్ బ్రూక్స్ యూనివర్సిటీకి చెందిన కన్స్యూమర్ సైకాలజీ, మార్కెటింగ్ విభాగాల రీసెర్చర్ ఇంద్రానీల్ ఛటర్జీ సూచించారు. ఎందుకంటే గ్రాస్‌హాపర్స్ కన్నా అవే రెడీగా దొరుకుతాయి."సప్లయ్ చైన్‌లో ఇబ్బందులు ఉన్నాయేమో.. గ్రాస్‌హాపర్స్ లభ్యత తక్కువగా ఉంది. వాటిని ప్రస్తుతం యూకేలో పెద్దయెత్తున పెంచడం లేదు. అందువల్ల వాటిని కొనుగోలు చేయడం కష్టంగా ఉంది" అని ఛటర్జీ వివరించారు. మరోవైపుచాలా దేశాల్లో అడవుల్లాంటి వాతావరణం సృష్టించి వైల్డ్ హార్వెస్టింగ్ పేరుతో విస్తృతంగా కీటకాలను పెంచడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.ఇప్పటికే వాతావరణంలోని మార్పులు, తెగుళ్లు, పురుగుమందుల కారణంగా వాటి ఉనికికి ముప్పు ఏర్పడింది. ఇలాంటి సందర్భంలో వాటిని ఆహారంగా వినియోగించుకుంటూ పోతే ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి.సీ కుకుంబర్: సెక్స్ సమస్యలను తీర్చే ఈ సముద్ర జీవులకు ఎందుకంత డిమాండ్?2050 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని ఓ అంచనా. అంతటి జనాభాకు సరిపడా ఆహారం కావాలంటే, ప్రస్తుతం ఉన్న ఆహార ఉత్పత్తి రెట్టింపు కావాలి.మరోవైపు మాంసాహారం మాని, దాని ద్వారా వచ్చే ప్రొటీన్లను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో, పురుగులను తినడం.. మీకు ఇబ్బంది అనిపిస్తే కీటకాలని అని పిలుద్దాం. అలా కీటకాలను తినడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఆహారలోటును భర్తీ చేయొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## 'సీరియల్ కిల్లింగ్స్': ఆ 42 మంది మహిళలను చంపింది ఒకరేనా?





కెన్యాలో సీరియల్ కిల్లర్ అనే ఆరోపణలున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేయడం ఆ దేశంలో ప్రకంపనలు సృష్టించింది.ఆయనను అరెస్టు చేసిన పరిస్థితులపై చాలామంది ప్రశ్నలు సంధిస్తున్నారు.కాలిన్స్ జుమైసీ ఖాలుషా అనే వ్యక్తి 42 మంది మహిళలను చంపినట్లు అంగీకరించారని పోలీసులు చెబుతున్నారు.అయితే, 33 ఏళ్ల కాలిన్స్‌ను నేరం అంగీకరించేలా హింసించారని మంగళవారం కోర్టులో ఆయన తరఫు న్యాయవాది వాదించారు.కాలిన్స్ కేసులో ఇది తాజా ట్విస్ట్. రాజధాని నైరోబీలోని ఒక పోలీస్ పోస్ట్‌కు సమీపంలో ఉన్న వాడుకలో లేని ఒక క్వారీలో ప్లాస్టిక్ కవర్లలో చుట్టిన తొమ్మిది మృతదేహాల అవశేషాలను ఇటీవల గుర్తించారు. ఈ మృతదేహాలన్నీ ఛిద్రమైన స్థితిలో దొరికాయి. 1) పోలీస్ పోస్ట్‌కు కొన్ని మీటర్ల దూరంలోకి ఈ మృతదేహాలు ఎలా వచ్చాయి?ముకురు క్వా న్జెంగా ఏరియాలోని ఒక పోలీస్ పోస్ట్‌కు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు దొరికాయి.పోలీస్ పోస్ట్‌కు చాలా సమీపంలో మృతదేహాలను పడేస్తుంటే పోలీసులు ఎందుకు గుర్తించలేకపోయారని చాలామంది సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో అధికారుల అలసత్వాన్ని స్థానికులు విమర్శించారు.ఘటనా స్థలానికి సమీపంలోని పోలీస్ పోస్ట్‌కు చెందిన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు.ఈ మృతదేహాలను పోలీసులు ఎందుకు గుర్తించలేకపోయారనే అంశాన్ని విచారించారో లేదో తెలియలేదు.అయితే, ఈ అంశంలో పోలీసుల పాత్రపై ప్రాథమిక దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు.ఈ మృతదేహాలను సాధారణ వ్యక్తి ఒకరు గుర్తించడం స్థానికులను ఆశ్చర్యపరుస్తోంది.కనిపించకుండా పోయిన వారిలో జోసెఫినో ఓవినో కూడా ఒకరు. జోసెఫినో తమ కుటుంబంలో ఒకరికి కలలోకి వచ్చి మృతదేహాలున్న ఈ ప్రదేశాన్ని గుర్తించడంలో సాయపడిందని ఆ కుటుంబీకులు చెప్తున్నారు.దీనిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆ తర్వాత కొంతమంది యువకులకు డబ్బులిచ్చి క్వారీలోని చెత్త కుప్పలోని శిథిలాల్లో వెతికించామని జోసెఫినో కజిన్ దయానా కెయా సిటిజన్ టీవీతో చెప్పారు.బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న తొమ్మిది మృతదేహాలను శుక్రవారం ఆ క్వారీలో గుర్తించారు. నైలాన్ సంచిలో మృతదేహాలను ఉంచి, తాడుతో కట్టేశారు.ఈ విషయం ప్రజల నుంచి తెలిసిందని తొలుత పోలీసులు చెప్పారు.ఆ తర్వాత ఈ కేసు గురించి ప్రశ్నించినప్పుడు డైరెక్టర్ ఆఫ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ హెడ్ మొహమ్మద్ అమిన్ మాట్లాడుతూ, "మేం కలలు కనే వాళ్లం కాదు, కలల్ని నమ్మం" అని అన్నారు.మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిని చూస్తే, వారిని వేర్వేరు సమయాల్లో చంపి ఉంటారని అర్థమవుతుందని పోలీసులు అన్నారు.కాలిన్స్ రెండేళ్లుగా మహిళలను హత్య చేస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.అయితే, ఈ మృతదేహాల అవశేషాలను వారిని చంపేసినప్పుడే పారేశారా? లేదా ఇటీవలే ఇక్కడ వదిలేశారా అనే అంశంలో స్పష్టత లేదు.పోలీసులు చెబుతున్నదానిలో చాలా లొసుగులు ఉన్నాయని హకీ ఆఫ్రికా రైట్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హుస్సేన్ ఖలీద్ అన్నారు.రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయని పోలీసులు, మృతదేహాలు లభ్యమైన మూడు రోజుల్లోపే ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.కాలిన్స్‌ను ఒక బార్‌లో పట్టుకున్నామని సోమవారం పోలీసులు చెప్పారు.అనుమానితుడి ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నామంటూ పోలీసులు 10 ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, గుర్తింపు కార్డులు, మహిళల దుస్తులను మీడియాకు చూపించారు. అనుమానితుడి ఇల్లు కూడా మృతదేహాలు లభ్యమైన ప్రదేశానికి సమీపంలోనే ఉంది.బాధితుల్లో ఒకరి మొబైల్ ఫోన్‌ను జియో లొకేటింగ్ చేయడం ద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ సాక్ష్యాల చెల్లుబాటుపై కాలిన్స్ తరఫు న్యాయవాది అనుమానాలు వ్యక్తం చేశారు.ఇప్పటివరకు ఒకే మృతదేహాన్ని గుర్తుపట్టారు. అది 24 ఏళ్ల రోసెలిన్ ఒంగోగో మృతదేహం.జూన్ 28న పని మీద ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె అప్పటినుంచి కనిపించకుండా పోయారని బీబీసీతో రోసెలిన్ సోదరుడు ఎమ్మాన్యుయేల్ ఒంగోగో చెప్పారు.ముకురులో కొందరి మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిసి అక్కడికి వెళ్లినట్లు ఆమె కుటుంబీకులు తెలిపారు.దుస్తులు, హెయిర్ స్టయిల్‌ను బట్టి రోసెలిన్ మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు.కాలిన్స్ భార్యే అతని మొదటి బాధితురాలని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఇతర బాధితులకు చెందిన వస్తువుల్లో ఆయన భార్య గుర్తింపుకార్డు కూడా లభ్యమైందని వెల్లడించారు.జోసెఫినో మృతదేహం గుర్తింపు కోసం ఇంకా ఎదురుచూస్తున్నామని బీబీసీతో ఆమె కుటుంబం తెలిపింది.తీహార్ జైలులో కల్వకుంట్ల కవితకు అస్వస్థత, ఆస్పత్రికి తరలించిన అధికారులు, దిల్లీ మద్యం పాలసీ కేసులో ఇప్పటి వరకు ఏం జరిగింది?

**కెన్యాలో మహిళల భద్రత గురించి పోలీసులు ఏం చెబుతున్నారు?**

తాజాగా తొమ్మిది మృతదేహాలు లభ్యం కావడంతో జనవరిలో 20 ఏళ్ల రీటా వేనీ దారుణ హత్య ఉదంతం మళ్లీ బయటకు వచ్చింది.నైరోబీలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు.ఈ కేసు దేశవ్యాప్తంగా పెరుగుతున్న మహిళల హత్యలు, ఇతర హింసలపై నిరసన ప్రదర్శనలకు దారితీసింది.కెన్యాలో 2016-2023 మధ్య 500 మందికి పైగా మహిళల హత్య కేసులు నమోదయ్యాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. తాజాగా క్వారీలోని చెత్తకుప్పలో లభ్యమైన మృతదేహాలన్నీ మహిళలవే.స్త్రీ హత్యలు, మహిళలపై హింసకు సంబంధించిన కేసులను పరిష్కరించడానికి పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించినప్పుడు, ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించలేమని పోలీస్ శాఖ అధికార ప్రతినిధి రెసిలా ఒన్యాంగో అన్నారు. అందరి ప్రాణాలను, ఆస్తులను రక్షించడమే పోలీసుల పని అని బీబీసీకి ఆమె చెప్పారు.

## 171 ఏళ్ల క్రితం సముద్రంలో మునిగిన ఓడ.. తాజాగా బయటపడ్డ భారీ నిధి.. విలువెంతో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..

స్వీడెన్ సముద్రంలో మునిగిపోయిన 171 ఏళ్ల నాటి ఓడను డైవర్లు కనుగొన్నారు. ఓడలో దొరికిన వస్తువులను చూసి వారంతా ఆశ్చర్యంలో మునిగిపోయారు. పరిశోధకులు ఆ ఓడలో పురాతన షాంపైన్ వైన్, మినరల్ వాటర్, పింగాణీ వస్తువులను కనుగొన్నారు. 19వ శతాబ్దంలో మునిగిపోయిన ఓడ శిథిలాలు బాల్టిక్ సముద్రంలో దాదాపు 190 అడుగుల లోతులో గుర్తించారు. సముద్రం లోతులో మునిగిపోయిన 171 ఏళ్ల నాటి ఓడను గుర్తించారు పరిశోధకులు. స్వీడన్ తీరంలో దాదాపు 190 అడుగుల లోతులో మునిగిపోయిన ఓడ శిథిలాలను పోలిష్ డైవర్ల బృందం కనుగొంది. ఓడలో షాంపైన్, వైన్, మినరల్ వాటర్, పింగాణీ వస్తువులను వారు కనుగొన్నారు. పరిశోధకులు తెలిపిన వివరాల మేరకు.. బాల్టిక్ సముద్రం అడుగున మునిగిపోయిన ఓడ ఓపెన్ చేయని సీల్డ్ షాంపైన్ సీసాలతో నిండి ఉన్నట్టుగా గుర్తించారు. ఈ నౌక 19వ శతాబ్దానికి చెందినది. ఏళ్ల తరబడి నీళ్లలో మునిగిపోయి ఉన్న ఈ ఓడ ఖరీదైన మద్యం సీసాలతో నిండిపోయి ఉందని పోలిష్ డైవర్ల బృందం తెలిపింది. ఈ ఓడలో 100 కంటే ఎక్కువ షాంపైన్ బాటిళ్లు ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. డైవర్లు సముద్రపు అడుగుభాగంలో మునిగిపోయిన ఓడల కోసం కొన్నేళ్లుగా వెతుకుతున్నందున, ఈ ఆవిష్కరణ చాలావరకు యాదృచ్ఛికమని అన్నారు పరిశోధకులు.వందల ఏళ్ల క్రితం సముద్రంలో మునిగిపోయిన ఓడను కనుగొన్న టీమ్ లీడర్ టోమాస్ట్ స్టాచురా ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.. నీళ్లలో మునిగిపోయిన ఓడ శిథిలాలలో షాంపైన్, మినరల్ వాటర్, పింగాణి పాత్రలు పెద్ద మొత్తంలో ఉన్నాయని చెప్పారు.

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియోల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్-డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అల వాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజ ృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్-స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.- శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు.

కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ. టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం

చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

## విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

## ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?



సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.